

భూములు దోచేస్తున్న దుష్ట చతుష్టయం

జగన్, బొత్స, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలపై తెలుగుదేశం సీనియర్ నేత, ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ ధ్వజం

- జగన్ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి... జనాన్ని పాతాళంలోకి నెట్టారు
- మూడు రాజధానులంటూ నాటకమాడి ఒక్కటి కూడా లేకుండా చేశారు
- గులకరాయి డ్రామాలతో మళ్లీ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నం



కంచరపాలెంమెట్టు వద్ద బాలకృష్ణ సభకు హాజరైన జనం

- ఈ ప్రాంత ప్రజలు ఎంతో సౌమ్యులు, విజ్ఞులు.... ఆలోచించి ఓటేయాలి
- జగన్‌ను ఇంటికి పంపించేందుకు సిద్ధం కావాలని పిలుపు
- రాష్ట్రం గాడినపడాలంటే చంద్రబాబు సీఎం కావాలి
- కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు



ప్రసంగిస్తున్న బాలకృష్ణ. చిత్రంలో కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, అసెంబ్లీ అభ్యర్థులు వెలగపూడి, గణబాబు, విష్ణుకుమార్‌రాజు ఉన్నారు. - మరిన్ని ఫొటోలు I పేజీలో



మాట్లాడుతున్న బాలకృష్ణ

విశాఖపట్నం/కంచరపాలెం, మే 3 (ఆంధ్రజ్యోతి): 'దుష్టచతుష్టయం...జగన్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలు ఉత్తరాంధ్రలో భూములు దోచేశారు. విశాఖలో విలువైన బే పార్క్, సీబీసీఎన్‌సీ భూములను కబ్జా చేశారు.' అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, హిందూపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ విరుచుకుపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖపట్నం వచ్చిన ఆయన శుక్రవారం సాయంత్రం నగర పరిధిలో పలు ప్రాంతాల్లో రోడ్డు షో నిర్వహించారు. అనంతరం కంచరపాలెం మెట్టు వద్ద నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి బాలకృష్ణ ప్రసంగించారు.

బొత్స, ధర్మాన, తమ్మినేని, అవంతి, అమర్ వంటి నేతల వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వైసీపీ పాలకులు ప్రశాంతంగా ఉండే విశాఖ నగరాన్ని గంజాయి వనంగా మార్చేశారని దుయ్యబట్టారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను పాతాళంలోకి నెట్టాడన్నారు. ధరలు పెంచి ప్రజలపై ... మిగతా 8వ పేజీలో



రోడ్‌షోలో యాపిల్ పండ్లతో గజమాల వేసి బాలకృష్ణకు స్వాగతం

బాలయ్యకు బ్రహ్మరథం

- అడుగడుగునా నీరాజనం పలికిన అభిమానులు, కార్యకర్తలు
- దారివెంబడి గజమాలలతో స్వాగతం
- పెదజాలరి పేట నుంచి ఆరిలోవ చివరి బస్టాప్ వరకూ రోడ్ షో
- కంచరపాలెం మెట్టులో సభ అనంతరం తిరిగి గోపాలపట్నం జంక్షన్ వరకూ...

విశాఖపట్నం, మే 3 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ నటుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నేత, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్వర్ణాంధ్ర సాకార యాత్ర పేరుతో ఆయన రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు తూర్పు నియోజకవర్గ పరిధిలోని పెదజాలరిపేట వద్ద నుంచి రోడ్ షో ప్రారంభించారు. బాలకృష్ణకు అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఓపెన్ టాప్ జీపుపై నిలబడి బాలకృష్ణ ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకుసాగారు. పెదజాలరిపేట నుంచి లాసన్స్ బే కాలనీ మీదుగా ఎంవీపీ కాలనీ, సమతా కాలేజీ జంక్షన్, వెంకోజీపాలెం జంక్షన్, హనుమంతువాక, డెయిరీ ఫామ్ జంక్షన్, రవీంద్రనగర్ జంక్షన్, తోటగరువు, బాలాజీనగర్, ఆరిలోవ పోలీస్ జంక్షన్ మీదుగా ఆరిలోవ కాలనీ చివరి బస్టాప్ వరకు రోడ్ షో సాగింది. దారివెంబడి అశేష జనసందోహం, అభిమానులు ఆయనకు గజమాలలతో స్వాగతం పలికారు. ప్రతి జంక్షన్ వద్ద వందలాది మంది ఎదురువచ్చి స్వాగతం పలికారు. జై బాలయ్య..జైజై బాలయ్య నినాదాలతో రోడ్‌షో సాగిన ప్రాంతాలు మార్మోగాయి. బాలయ్యను చూసేందుకు పెద్దఎత్తున మహిళలు, యువత ఆయా జంక్షన్లు, కూడళ్ల వద్ద బారులుతీరారు. బాలయ్యపై పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనేకచోట్ల అభిమానంతో చంటి పిల్లలను ... మిగతా 8వ పేజీలో

అదానీ పోర్టులో నేటి నుంచి ఆపరేషన్లు

స్టీల్‌ప్లాంటుకు సహకరించాలని హైకోర్టు ఆదేశం


- కార్మికులతో చర్చలు జరపాలని యాజమాన్యానికి సూచన

విశాఖపట్నం, మే 3 (ఆంధ్రజ్యోతి): అదానీ గంగవరం పోర్టులో నిర్వాసిత కార్మికుల సమస్యకు హైకోర్టు చెక్ పెట్టింది. మెరుపు సమ్మె వల్ల స్టీల్ ప్లాంటుకు బొగ్గు, లైమ్‌స్టోన్ నిలిచిపోయిన కారణంగా తీవ్ర నష్టాలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున తక్షణం కార్మికులు అంతా విధుల్లో చేరి, ఆపరేషన్లు ప్రారంభించాలని హైకోర్టు శుక్రవారం ఆదేశించింది. అదే సమయంలో పోర్టు యాజమాన్యం ఇటు నిర్వాసిత కార్మికులతోను, అటు రెగ్యులర్ కార్మికులతోను చర్చలు జరిపి, వారి డిమాండ్ల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. తిరిగి ఈ కేసును జూన్ 24న విచారిస్తామని పేర్కొంది.

స్టీల్ అధికారుల సంఘం చొరవ వల్లనే...

పోర్టులో గత నెల 12వ తేదీన నిర్వాసిత కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. దీనివల్ల ఆపరేషన్లు ఆగిపోయాయి. స్టీల్‌ప్లాంటుకు కన్వేయర్ బెల్ట్ ద్వారా రావలసిన ముడి పదార్థాలన్నీ ఆగిపోయాయి. ఐదు రోజుల పాటు పలు ప్రయత్నాలు చేసినా ఎటువంటి పురోగతి లేకపోవడంతో విశాఖ ఉక్కు అధికారుల సంఘం తరఫున ప్రధాన కార్యదర్శి కేవీడీ ప్రసాద్ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. దాంతో అన్ని శాఖలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. ఏప్రిల్ 19 నుంచి మే 3వ తేదీ వరకు ఎనిమిది వాయిదాల్లో అందరి వాదనలు విన్న తరువాత స్టీల్‌ప్లాంటును పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని, ప్లాంటు ... మిగతా 8వ పేజీలో

తూర్పు వైసీపీ అభ్యర్థి, ఎంపీ ఎంవీవీ ఇంట్లో సోదాలు



ఎంపీ ఇంటి గేటు వద్ద పోలీసులు, ఎన్నికల సిబ్బంది - మెయిన్‌లో

రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థి మృతి

- మరో ఇద్దరికి గాయాలు
- సింధియా జంక్షన్ వద్ద ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బైక్

- మెయిన్‌లో

అస్మదీయులకు విస్కో నిధులు

ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్న ఓ అధికారి

- జీవీఎంసీలో వింత పోకడ
- అధికారి బంగ్లాలో ప్రైవేటు ఉద్యోగికి విస్కో నుంచి జీతం
- విమర్శలు వెల్లువెత్తడంతో తొలగించిన వైనం
- గెస్ట్‌హౌస్ పేరుతో ఐఏఎస్ అధికారి భవనానికి నెలకు రూ.లక్షలు అద్దె రూపంలో చెల్లింపు
- జీ-20 పనులకు కూడా విస్కో నుంచే బిల్లుల చెల్లింపు
- కౌన్సిల్ ఆమోదం లేకుండానే యథేచ్ఛగా నిధుల వ్యయం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం ఇండస్ట్రియల్ వాటర్ సప్లై కార్పొరేషన్ (విస్కో) జీవీఎంసీలోని ఓ అధికారి కనుసన్నల్లోకి వెళ్లిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలు కాదని, ఇష్టారాజ్యంగా విస్కో నిధులు ఖర్చు చేయడంతో పాటు, ఇతర సంస్థల నుంచి చెల్లించాల్సిన బిల్లులను కూడా ఈ కార్పొరేషన్ నుంచే విడుదల చేయడం వివాదాస్పదమవుతోంది. అస్మదీయులైన కాంట్రాక్టర్లు, కీలక ప్రభుత్వ అధికారుల పనులు చేసిపెట్టడానికి ఎలాంటి అనుమతులు లేకుండానే నిధులు ఖర్చు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



నగరం, పరిసరాల్లోని పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు జీవీఎంసీ ఆధ్వర్యంలో విస్కో పేరుతో ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేశారు. 'విస్కో'లో ఎన్‌టీపీసీ, స్టీల్ ప్లాంట్, హెచ్‌పీసీఎల్, ఏపీఐఐసీలు స్టేక్ హోల్డర్లుగా, జీవీఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్, చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఉంటారు. రిజర్వాయర్ల నుంచి నీటిని తీసుకువచ్చేందుకు ఏలేరు కాలువ తవ్వకానికి విస్కోనే నిధులు సమకూర్చడంతోపాటు బాధ్యతలు కూడా చూస్తోంది. నీటిని వినియోగించుకుంటున్నందుకు జీవీఎంసీతోపాటు స్టేక్ హోల్డర్లుగా ఉన్న కంపెనీలు విస్కోకు చార్జీలు చెల్లిస్తాయి. అయితే కాలువ నిర్వహణ, రిజర్వాయర్‌లో పంపింగ్ వంటి పనులను జీవీఎంసీ చూస్తుండడంతో విస్కో నిధులు ఖర్చు పెట్టడంలో జీవీఎంసీ అధికారులలు పెత్తనం చెలాయిస్తుంటారు. ఖర్చు చేయాల్సిన మొత్తానికి సంబంధించిన వివరాలు బోర్డు మీటింగ్‌లో పెట్టి ఆమోదం తీసుకోవాలనేది నిబంధన. ఒకవేళ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి అయితే అక్కడా చర్చిస్తారు. అయితే కొద్దిరోజులుగా జీవీఎంసీలోని ఓ అధికారి విస్కో నిధులను ఖర్చు చేయడంలో నిబంధనలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బోర్డు ఆమోదం లేకుండానే ఖర్చు ... మిగతా 8వ పేజీలో

పట్టాలెక్కని పర్యాటక రైలు

కైలాసగిరిపై ఆగిపోయిన సర్క్యులర్ ట్రైన్

- మరమ్మతులకు గురైనా పట్టించుకోని వీఎంఆర్‌డీఏ
- సందర్శకులకు నిరుత్సాహం
- బ్యాటరీ కారు కూడా మూలకు...

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఎవరి పని వారే చేయాలనేది పాత సామెత. ఒకరి పని మరొకరు చేస్తే అది సవ్యంగా సాగదని, అసలుకే మోసం వస్తుందనేది దాని అర్థం. కైలాసగిరిపై పర్యాటకుల కోసం ఉద్దేశించిన సర్క్యులర్ ట్రైన్ విషయంలో సరిగ్గా ఇదే జరిగింది. సుమారు రెండు దశాబ్దాలుగా కైలాసగిరిపై ఆ ట్రైన్ నడుస్తోంది. కొండ మొత్తం తిరిగి చూడలేని పర్యాకుల కోసం దీనిని ఏర్పాటుచేశారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పర్యాటక రైల్వే స్టేషన్‌లో టికెట్ తీసుకొని ఆ ట్రైన్ ఎక్కితే...నగరం కనపడేలా కొండ చుట్టూ తిప్పి తీసుకువస్తారు. దీనికి మంచి డిమాండ్ ఉంది. కైలాసగిరికి వెళ్లే పర్యాటకుల్లో 70శాతం ఈ ట్రైన్ ఎక్కకుండా వెనక్కి రారు. ఇప్పుడు ఈ ట్రైన్ మూడు నెలల నుంచి మూలన పడింది. రిపేర్లు రావడంతో పక్కన పడేశారు. పట్టించుకునే దిక్కు లేదు. ఇది వేసవి సీజన్. పిల్లలకు సెలవులు. కైలాసగిరికి రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ ట్రైన్ అందుబాటులో లేకపోవడం వల్ల వచ్చిన వారు అంతా తిరిగి చూడలేక మధ్యలోనే వెనుతిరిగి వెళ్లిపోతున్నారు.



కైలాసగిరిపై పడకేసిన సర్క్యులర్ ట్రైన్



మూలకు చేరిన బ్యాటరీ కారు

ఈ సర్క్యులర్ ట్రైన్‌ను పీపీపీ విధానంలో శారదా రోడ్ వేస్ సంస్థ నడిపేది. లీజు డబ్బుల విషయంలో ఇరు వర్గాల మధ్య విభేదాలు వచ్చి న్యాయ స్థానాలను ఆశ్రయించారు. అక్కడ వీఎంఆర్‌డీఏకు అనుకూలంగా తీర్పు రావడంతో గత ఏడాది మే 13వ తేదీన సర్క్యులర్ ట్రైన్‌ను ఆ సంస్థ నుంచి స్వాధీనం చేసుకున్నారు. మరొకరికి అప్పగిస్తే మళ్లీ వివాదాలు వస్తాయనే ఉద్దేశంతో వీఎంఆర్‌డీఏ అధికారులే దీనిని సొంతంగా నడపాలని నిర్ణయించారు. మే నెల చివరి వారం నుంచి బాధ్యతలు తీసుకున్నారు. రైల్వే అధికారులను తీసుకువచ్చి అవసరమైన రిపేర్లు చేయించి, కొన్నాళ్లు నడిపారు. ఆ తరువాత మళ్లీ దానికి మరమ్మతులు రావడంతో పట్టించుకోవడం మానేశారు. ఈ రైలు కోసం కొండ చుట్టూ ప్రత్యేకంగా ట్రాక్ అన్నీ ఉన్నాయి. అవన్నీ ఇప్పుడు బూడిదలో పోసిన పన్నీరుగా మారాయి.

తెలుగు మ్యూజియానికీ అదే దుర్గతి

ఇదే కైలాసగిరిపై రూ.20 కోట్ల వ్యయంతో తెలుగు మ్యూజియం నిర్మించారు. అది కొండకు ... మిగతా 8వ పేజీలో



మసీదు ఎదుట ప్రచారంలో వంశీకృష్ణ



పవన్ కల్యాణ్‌తో మహేష్‌బాబు ఫ్యాన్స్ ప్రతినిధులు



జనసేనలో చేరిన కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్లు శేషులత, అమ్మాజీ

ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి

» 'దక్షిణం' జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

మహారాణిపేట, మే 3: ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహారాణిపేట 29వ వార్డులో మక్కా మసీదులో వంశీకృష్ణ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనలకు విచ్చేసిన ముస్లింలకు పేరు పేరునా ఆత్మీయంగా పలకరించారు. తన గుర్తు గాజుగ్లాసు, ఎంపీ అభ్యర్థి భరత్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు వంశీకృష్ణ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ముస్లిం సోదరుల తో పాటు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలు వంశీని సన్మానించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

జనసేన పార్టీకి మహేష్ బాబు ఫ్యాన్స్ మద్దతు

వంశీకృష్ణకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్టు విశాఖ సిటీవైడ్ కృష్ణా అండ్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ తెలిపింది. శుక్రవారం అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది రాజశేఖర్, ఉపాధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్‌లు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ పూర్తి మద్దతును తెలిపారు. సంఘ సభ్యులంతా కూటమి అభ్యర్థుల ను గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే, సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దీనిపై పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు.

పవన్ సమక్షంలో జనసేనలో చేరిన మాజీ కార్పొరేటర్లు

జగదాంబ కూడలి, మే 3: జనసేన పార్టీలో నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్లు ఆపార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో గురువారం ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లుగా పనిచేసిన శేషులత, నారా అమ్మాజీ దంపతులు, ఆటో రాజు పాత (27 వార్డు) వైసీపీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి 37వ వార్డుకుచెందిన చింతపల్లి సత్యవతి దక్షిణ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ నేతృత్వంలో పార్టీలో చేరారు. పవన్ కల్యాణ్ వారందిరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్ నిరంకుశ పోకడలతో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన దక్షిణ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు అత్యధిక మెజార్టీ కోసం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులతోపాటు కూటమి ప్రతినిధులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరులతో విష్ణుకుమార్‌రాజు



సీతమ్మధార పరిధిలో ప్రచారం..

వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి

» ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం, మే 3 : వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ పాలనకు చరమ గీతం పాడాలని ఉత్తర నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు పిలుపునిచ్చారు. గ్రేటర్ 44వ వార్డు పెద్దూరు మసీదు వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకంగా పాలనసాగించడంతో ప్రజలంతా తీవ్ర కష్టాలు పడ్డారన్నారు. ఈ స్థితిలో ఇబ్బందులు తొలగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించేందుకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్నికల కో ఆర్డినేటర్ మహ్మద్ నజీర్, ఎన్.రఘునాథ్, కొయిలాడ వెంకటేశ్, పడాల పరమేశ్వరరావు పాల్గొన్నారు. విష్ణుకుమార్‌రాజుకు మద్దతుగా 46వ వార్డులో ఆయన కుమార్తె శ్యామల దీపిక విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూ టమి ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు. 2014లో ఐదేళ్లపాటు విష్ణుకుమార్‌రాజు ఎమ్మెల్యేగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. మరల విష్ణుకుమార్‌రాజు ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిన్ని పథకాలు ప్రవేశపెడతారని చెప్పారు. ఈ నేపథ్యంలో కమలం గుర్తుపై ఓటు వేసి విష్ణుకుమార్‌రాజు గెలిపించాలని కోరారు.

కంచరపాలెం: ఉత్త నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌ను గెలుపించాలని ఆయన అల్లుడు, బీజేపీ నేత సునీల్ అగర్వాల్ పేర్కొన్నారు. 47వ వార్డు పరిధి కప్పరాడ,పెదకొత్తూరు,అరుంధతీనగర్ ప్రాంతాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. వార్డ్ ఇన్‌చార్జి దీనం కొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో జరిగి ఈ ప్రచారంలో జి.అరుణ్‌బాబు,మోర్తారాజారావు,అప్పలరాజు,కాంతారావు పాల్గొన్నారు.

మురళీనగర్: విష్ణుకుమార్ రాజుకు మద్దతుగా టీడీపీ వార్డు అధ్యక్షులు సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ప్రచారం చేశారు. మురళీనగర్ సెక్టార్‌లలో ఇంటింటికి వెళ్లి కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.

సీతమ్మధార: ఉత్తరం కూటమి అభ్యర్థి విష్ణుకుమార్ రాజును గెలిపించాలని టీడీపీ 24వ వార్డు అధ్యక్షురాలు బర్ల పద్మలత కోరారు.వార్డు పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని కాలనీ, నక్కవానిపాలెం 60 అడుగుల రోడ్డు, క్రాంతినగర్ తదితర ప్రాంతాల్లో విష్ణుకుమార్‌రాజు ప్రచారం చేశారు. జనసేన, బిజెపి, టిడిపి నాయకులు పెద్ద ఎత్తుతో పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఉమ్మడి మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. విష్ణుకుమార్ రాజు పలువురి నాయకులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్స్ అథ్లెట్స్‌కు అభినందనలు



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

మాధవధార, మే 3 ; ముంబైలో గత నెలాఖరున జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పాల్గొని సత్తా చాటిన విశాఖ క్రీడాకారులకు వెటరన్ వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తరఫున సత్కరించారు. మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స్ పార్కులో శుక్రవారం ఏర్పాటు చేసిన సభలో వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. 200 మీటర్ల నడకలో స్వర్ణ పతకం సాధించిన డి.సరోజిని, రజిత, కాంస్య పతకాలను సాధించిన అథ్లెట్స్ బి.వి జయలక్ష్మి, టి.సుధాకర్, ఎన్.దుర్గ, పాటిల్, తాతారావులకు ప్రశంసిస్తూ మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో వెటరన్ అథ్లెట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్వీసుధాకర్, శ్రీనివాస్, కమల్ తదితరులు హాజరయ్యారు.

ఉత్సాహంగా చెస్ శిక్షణ



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

మురళీనగర్, మే 3 ; గ్రేటర్ 50వవార్డు వాకర్స్ క్లబ్‌లో బాలలకు వేసవి ఉచిత చెస్ క్రీడా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. మే 4వ తేదీ వరకు కొనసాగే శిబిరంలో చెస్ మాస్టర్ ఉమాపతి బాలలకు ఆటలో మెలకువలు నేరిస్తున్నారు. రోజూ సాయంత్రం 5 నుంచి 6.30 గంటల వరకు వాకర్స్ క్లబ్ కళా వేదిక వద్ద శిక్షణ కొనసాగుతోంది. బాలలు ఎవరి చెస్ బోర్డుని మాత్రం వాళ్ల సమకూర్చుకుని హాజరవుతున్నారు. ఈసందర్భంగా చెస్ మాస్టర్ ఉమాపతి మాట్లాడుతు, చెస్ ఖరీదైన గేమ్‌గా మారుతున్న నేపథ్యంలో వాకర్స్‌క్లబ్ ఏటా ఉచిత శిక్షణలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. క్లబ్ అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి, కార్యదర్శి పి.చెల్వరాజుల సహకారంతో తాను కూడా పూర్తిగా ఉచిత బోధిస్తున్నట్టు తెలిపారు. పరిసర ప్రాంతాల నుంచి 80 మంది వరకు బాలలు శిబిరానికి హాజరవుతున్నారు. చివరి రోజు ప్రోత్సాహక బహుమతులు అందిస్తారు.

పైడిమాంబ జాతర మహోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

సీతంపేట, మే 3: సీతంపేటలోని గ్రామ దేవత మూడుగుళ్ల అమ్మవారి ఆలయలో వెలసిన పైడిమాంబ అమ్మవారి మహోత్సవ పం డగ బ్రోచర్‌ని శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. అమ్మవారి పండగ చాటింపు జూన్ 9న, పదోతేదీన తొలేళ్లు, జూన్ 11న ప్రధాన పండగ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి సారిపిల్లి గంగరాజు తెలిపారు. అమ్మవారి ఆలయంకి ప్రత్యేకంగా రంగులతో అలంకరించి పండుగ ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బోర ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నమ్మి వెంకట్, కోశాధికారి బోరా రమణ, వారాధి శ్రీను, సానబోయిన సురేష్, మంచిపిల్ల ఆదిబాబు, పండుగ ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇసరపు రాజేష్‌బాబు, ఆలయ అర్చకులు శివగణేష్ శర్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రచారంలో కరపత్రం అందిస్తున్న కేకే రాజు



విశ్వతేజ పాఠశాలలో మాట్లాడుతున్న దృశ్యం

అందుబాటులో ఉంటా.. సేవలందిస్తా

» వైసీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు

సీతమ్మధార, మే 3: ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని వైసీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. జీవీఎంసీ 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో నరసింహనగర్ ప్రాంతంలో ప్రచారం చేపట్టారు. స్థానిక ప్రజలు ఆయనకు హారతులు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాల చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా నరసింహనగర్ ప్రాంతంలో గిరి ప్రదర్శనకు వెళ్లే రోడ్డు, ఇతర రోడ్డు, డ్రైన్స్ పార్కులు అభివృద్ధి చేసినట్టు చెప్పారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో రూ. 1500 కోట్ల పెట్టుబడితో ప్రఖ్యాత రహిజా గ్రూప్ వారి ఇనార్బిట్ మాల్ తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా 15వేల మందికి ఉపాధి లభించనుందన్నారు. వైసీపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయనుందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ ఛైర్మన్‌లు, డైరెక్టర్‌లు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వతేజలో టీచర్స్, పేరెంట్స్‌తో ఆత్మీయ సమావేశం

అక్కయ్యపాలెం, మే 3 : గ్రేటర్ 55వ వార్డు తాటిచెట్లపాలెంలోని విశ్వతేజ పాఠశాలలో ఉపాధ్యాయులు, పేరెంట్స్‌తో ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అందరూ తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి శ్రీనివాస్, కేవీఎన్ శశికళ, నాయకులు దుప్పలపూడి శ్రీనివాస్, శివగణేష్, గంగా మహేష్, అంబటి శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారుల ఇష్టారాజ్యం

» సెల్లార్ల పార్కింగ్ లేకుండానే వ్యాపారాలు

» ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఇరువైపులా పార్కింగ్ సమస్య

డాబాగార్డెన్స్, మే 3: ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఇరువైపులా ఇష్టానుసారంగా వ్యాపార కార్యకలాపాలుసాగిస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. టీఎస్సార్ కాంప్లెక్స్ రోడ్డు నుంచి ఖజానా జ్యూవలరీ వరకు, అక్కడినుంచి యూనియన్ బ్యాంకు వరకు జ్యూవలరీ షోరూంలు, బట్టల దుకాణాలు, బుక్స్, స్టేషనరీ షాప్‌లు ఇతరత్రా వాణిజ్య సముదాయాలున్నాయి. ఈ షాపుల వద్దకు వినియోగదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆయా దుకాణదారులు ఏ మాత్రం పార్కింగ్ సదుపాయం కల్పించకపోవడంతో రోడ్డుపైనే వాహనాలను, కార్లను పార్కింగ్ చేయాల్సిన దుస్థితి నెలకొంటోంది. షాపులకు వెళ్లి వచ్చే లోపు..ట్రాఫిక్‌పోలీసులు రోడ్డుపై ఉన్న వాహనాల ఫొటోలు తీసి ఈ చలానాలు రాస్తుండడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. ఇలా వచ్చివెళ్లివచ్చినాసరే జరిమానాలు రాసేస్తున్నారంటూ వాపోతున్నారు. పార్కింగ్ సదుపాయం కల్పించాలని దుకాణదారులను అడగాలని, తమకు జరిమానాలు వేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బుక్స్‌షోరూం, జ్యూవలరీ ఇతరత్రా జ్యూస్‌సెంటర్లు తదితర వాణిజ్య సముదాయాలకు వచ్చే వెళ్లే సమయంలో సరైన పార్కింగ్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.



టీఎస్సార్ కాంప్లెక్స్ ఎదురుగా రోడ్డుపైన నిలిపిన వాహనాలు

'బంగారు భవిష్యత్తుకు ఓటే ఆయుధం'

మద్దిలపాలెం, మే 3: బంగారు భవిష్యత్తుకు ఓటే ఆయుధమని దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్ చెప్పారు. శివాజీపాలెంలోని తన కార్యాలయంలో శుక్రవారం పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వంశీకృష్ణ ఓట్‌ఫర్ బెటర్ ఫ్యూచర్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతీ ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ జాతీయ కార్యదర్శి పీఎల్‌కే మూర్తి, విశాఖ చాప్టర్ అధ్యక్షుడు నరసింహం, శర్మ, వి.యప్రసాద్, మార్టిన్ పాల్గొన్నారు.

టీడీపీలోకి మత్స్యకార యువత

మహారాణిపేట, మే 3: తెలుగుదేశం పార్టీలో పలువురు మత్స్యకార యువత చేరారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో సౌత్ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును ము ఖ్యమంత్రిని చేయటమే లక్ష్యమన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, ఎంపీగా శ్రీభరత్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. పెంటయ్య మాస్టారు, అయ్యప్ప, తాతాజీ, కొర్లయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'వైసీపీ మూకల దాడి దారుణం'

మహారాణిపేట, మే 3: మచిలీపట్నంలో విశ్వబ్రాహ్మణ కర్రి మహేష్ కుటుంబంపై వైసీపీ మూకలు దాడికి పాల్పడడం దారుణమని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్, టీడీపీ నాయకుడు గోడి నరసింహాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ చట్టం ద్వారా విశ్వ బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలని కోరారు. మచిలీ పట్నం లో విశ్వ బ్రాహ్మణ కుటుంబీకులుపై వైసిపి రౌడీ మూకలు దాడి చేసి అవమాన కర రీతిలో వ్యవహరించినట్టు పేర్కొన్నారు. బాధిత కుటుం బానికి న్యాయం జరగకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేయటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు ఈ సమావేశంలో నగర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముదపాక రవి, ప్రధాన కార్యదర్శి బ్రహ్మాజీ, వర్కింగ్ ప్రెసి డెంట్ పక్కి కొండలరావు, ఈర్ని ప్రకాష్, కుప్పిలి మణి, పెదగాడి గోపి , చిప్పాడ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

'భారీ' అవగాహన!



బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన భారీ ఓటింగ్ యంత్రం నమూనా

సార్వత్రిక ఎన్నికల్లో నగర వాసులంతా ఓటింగ్‌లో పాల్గొనేలా విశాఖ జిల్లా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నం బీచ్ రోడ్డులో పెద్ద ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాట్ (బొమ్మలను) అమర్చారు. ఇవి ఆ రహదారిలో ప్రయాణించే వారి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నూరు శాతం ఓటింగ్ జరగడానికి ఇది సహకరిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

భూములు దోచేస్తున్న దుష్ట చతుష్టయం

... 7వ పేజీ తరువాయి

ఆర్థిక భారాన్ని మోపుతున్నాడన్నారు. కోడికత్తి, బాబాయ్ గొడ్డలి, గులకరాయి డ్రామాలతో ప్రజలను మభ్యపెట్టే యత్నాన్ని జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నాడన్నారు. మూడు రాజధానులంటూనాటకాలాడిన జగన్..చివరికి ఒక్క రాజధాని కూడా లేకుండా చేశాడన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రశ్నించే గొంతుకలను నొక్కడం, ఎదురుతిరిగిన వారిపై దాడులు చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. జగన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం గాడిన పడాలంటే చంద్రబాబు అధికారంలోకి రావడం తప్పనిసరన్నారు. లోటు బడ్జెట్‌తో ఏర్పాటైన రాష్ట్రాన్ని ఆయన అభివృద్ధిలో పరుగులు పెట్టించారని, తలసరి ఆదాయం పెరిగేలా చేశారన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందేందుకు కొందరు నేతలు యత్నిస్తున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని ప్రజలకు సూచించారు.

మేనిఫెస్టోతో ప్రజల జీవితాల్లో వెలుగులు..

తెలుగుదేశం పార్టీ అంటేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటే పార్టీ అని బాలకృష్ణ పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేవిధంగా మేనిఫెస్టో విడుదల చేశామన్నారు. గురజాడ, శ్రీశ్రీ వంటి ప్రముఖులు పుట్టిన పుణ్యనేల, కళలకు కాణాచీ ఈ ప్రాంతమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఎంతో సౌమ్యులు, విజ్ఞులు అని, ఆలోచించి ఓటేయాలన్నారు.

ఎంవీవీ, కేకే రాజుపై విమర్శలు..

విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ రాష్ట్ర అభివృద్ధి, విశాఖకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో చర్చించిన దాఖలాలు లేవని, తప్పుడు పత్రాలతో సీబీసీఎన్‌సీ భూములు కొట్టేసే ప్రయత్నం చేశారని బాలకృష్ణ విమర్శించారు. ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి కేకే రాజు గూండాయిజం, అరాచకాలు మితిమీరుతున్నాయని, భూ కబ్జాలు చేస్తాడన్నారు. అతని గురించిన తెలిసిన ప్రజలు అభివృద్ధి కావాలో, అరాచకం కావాలో తేల్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థులు వెలగపూడి రామకృష్ణబాబు (తూర్పు), గణబాబు (పశ్చిమ), విష్ణుకుమార్‌రాజు (ఉత్తరం) పాల్గొన్నారు. సభలో బాలకృష్ణ తనదైన శైలిలో డైలాగ్‌లు, మేనరిజంతో అభిమానులను అలరించారు. విశాఖలో అత్యధికంగా సినిమాలు షూటింగ్ చేశానని, తాను ఇక్కడ షూటింగ్ చేసినన్ని సినిమాలు మరే హీరో చేయలేదని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రకు వస్తే తనలోని నెత్తురు మరుగుతుందన్న మాటలకు సభకు హాజరైన ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

బాలయ్యకు బ్రహ్మరథం

... 7వ పేజీ తరువాయి

బాలకృష్ణకు ఇవ్వగా.. వారిని ఆప్యాయంగా తీసుకుని ముద్దుపెట్టి ఆశీర్వచనాలు అందిస్తూ ముందుకుసాగారు. ఆరిలోవ చివరి బస్టాప్ వద్ద రోడ్ షో ముగించిన బాలకృష్ణ అక్కడి నుంచి నేరుగా కంచరపాలెం మెట్టు వద్ద ఏర్పాటుచేసిన సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సభ అనంతరం కంచరపాలెం మెట్టు నుంచి ఎన్ఏడీ మీదుగా గోపాలపట్నం జంక్షన్ వరకూ రోడ్ షో సాగింది. అక్కడి నుంచి ఎస్.కోట నియోజకవర్గ పరిధిలోని కొత్తవలసలో నిర్వహించిన సభలో పాల్గొనేందుకు ఆయన వెళ్లారు. రోడ్ షోలో బాలకృష్ణ వెంట కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థులు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, విష్ణుకుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు. రోడ్ షోలో భాగంగా ఓపెన్ టాప్ వాహనంలో నిలబడి బాలకృష్ణ తనదైన శైలిలో చేసిన పలు విన్యాసాలు అభిమానులను అలరించాయి. మైక్ పైకి విసిరి పట్టుకోవడం, కళ్లద్దాలను తనదైన శైలిలో పైకి విసిరి జేబులో పడేలా చేయడం వంటివన్నీ చూసిన అభిమానులు పులకించిపోయారు. జై బాలయ్య నినాదాలతో హోరెత్తించారు.

అదానీ పోర్టులో నేటి నుంచి ఆపరేషన్లు

... 7వ పేజీ తరువాయి

జాతీయ సంపద అని, బొగ్గు సరఫరా లోపం వల్ల దానికి నష్టం జరగడానికి వీల్లేదని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా, పోలీసు అధికారులు, పోర్టు యాజమాన్యంతో పాటు రెగ్యులర్, నిర్వాసిత కార్మికులు అందరికీ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వాసిత కార్మికుల తరఫున సిఐటీయూ కూడా ఈ కేసులో మరో పిటిషన్ వేయడంతో అందరికీ ఇదే వర్తిస్తుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో నాలుగో తేదీ నుంచి కార్మికులు విధులకు హాజరవుతామని సీఐటీయూ తెలిపింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం కార్మికులతో పోర్టు యాజమాన్యం చర్చించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది.

అస్మదీయులకు విస్కో నిధులు

... 7వ పేజీ తరువాయి

చేస్తున్నారని, ఆ తర్వాత ర్యాటిఫికేషన్ చేయించుకుంటున్నారని సమాచారం. ఈ అధికారికి ఎదురుచెప్పే ధైర్యం లేక బోర్డు సభ్యులు కూడా అడ్డగోలు ఖర్చులను ఆమోదిస్తున్నారని కొంతమంది అధికారులే చెబుతున్నారు.

ఇటీవల సదరు అధికారి బంగ్లాలో సహాయకుడిగా ఓ ప్రైవేటు వ్యక్తిని నియమించుకున్నారు. అతడికి విస్కో నుంచే జీతం చెల్లించడంతో విషయం బయటకు పొక్కింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. తాజాగా జీవీఎంసీకి గెస్ట్‌హౌస్ పేరుతో విశాలాక్షి నగర్‌లో ఒక ఐఏఎస్ అధికారి కుటుంబ సభ్యులకు చెందిన భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. ఐదంతస్తుల భవనానికి నెలకు రూ.20 లక్షలు అద్దె చెల్లించేలా ఒప్పందం చేసుకున్నట్టు టీడీపీ, జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఆ మొత్తాన్ని కూడా ప్రతి నెలా విస్కో నుంచే చెల్లించినట్టు జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు. జీవీఎంసీకి గెస్ట్‌హౌస్ అవసరమై అద్దె భవనం తీసుకోవాలనుకుంటే కచ్చితంగా కౌన్సిల్‌లో ప్రతిపాదన పెట్టి ఆమోదం పొందాలి. కానీ అవేమీ పాటించకుండానే ఒప్పందం చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పాటు గత ఏడాది ఏప్రిల్‌లో జరిగిన జి-20 సదస్సుకు సంబంధించి నగరంలో పచ్చదనం పెంపు, సుందరీకరణకు పనులను అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ చేపట్టింది. ఈ బిల్లులు ఆ సంస్థే చెల్లించాల్సి ఉంది. కానీ విస్కో నుంచి చెల్లించినట్టు విపక్ష నేతలు ఆధారాలతో సహా బయటపెట్టారు. విస్కో నిధులను కేవలం నీటి సరఫరాకు సంబంధించిన పనులకు మాత్రమే అదీ బోర్డు అనుమతితో వెచ్చించాల్సి ఉన్నప్పటికీ, ఆ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో కొంత మంది అధికారులే విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

పట్టాలెక్కని పర్యాటక రైలు

... 7వ పేజీ తరువాయి

అవతలి వైపున ఉండడం, అంత దూరం నడుచుకుంటూ వెళ్లే ఓపిక లేక చాలా మంది దానిని చూడకుండానే పర్యటన ముగించుకుంటున్నారు. ఇలాంటి వారి కోసం బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేశారు. టిక్కెట్ తీసుకొని ఎక్కితే తెలుగు మ్యూజియం వద్ద దించేవారు. ఇప్పుడు ఆ బ్యాటరీ కారు కూడా పొదై తుప్పల్లో చేరింది. సొంతంగా నడిపే శక్తి లేనప్పుడు మూడో పార్టీకి లీజుకు ఇస్తే పర్యాటకులకు ఇబ్బంది ఉండేది కాదని, ఎంతో ఆశతో వచ్చే పర్యాటకులను నిరాశ పరుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న కరణంరెడ్డి నరసింగరావు

మోదీ సభను సక్సెస్ చేయాలి

బీజేపీ 'గాజువాక' కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

ఉక్కుటౌన్‌షిప్, మే 3: అనకాపల్లిలో ఈ నెల ఏడో తేదీన జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయవలసిందిగా బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు విజ్ఞప్తి చేశారు. ఈ సభలో నుంచి బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా పేర్కొన్నారు. పంతులుగారి మేడ వద్దనున్న బీజేపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా మరోసారి బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. కూటమి విజయంతోనే ఏపీ అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని రంగాలను వైసీపీ సర్కారు కుదేలు చేసిందని విమర్శించారు. నాయకులు సోంబాబు, శంకరరావు, బాటా శ్రీనివాస్, శశిధరన్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలి: ఉక్కు సీఎండీ అతుల్‌భట్

ఉక్కుటౌన్‌షిప్, మే 3: స్టీల్‌ప్లాంట్ ఎల్అండ్‌డీసీ విభాగంలో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో పల్స్ (ప్రొఫెషన్ యుటిలిటీ బై లీడర్‌షిప్ సపోర్టు, ఎంకరేజ్‌మెంట్)పై ఒకరోజు ఇంటరాక్షన్, శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ మాట్లాడుతూ యువ ఉద్యోగుల సృజనాత్మకత ఆలోచన విధానాలకు ఉక్కు యాజమాన్యం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సంస్థను మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు నూతన ఆవిష్కరణలు చాలా ముఖ్యమన్నారు. ఈ శిక్షణలో 15 బృందాలు పాల్గొన్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్(పర్సనల్) ఎస్‌సీ పాండే, స్వతంత్ర డైరెక్టర్లు ఎస్‌కే హిరాణి, ఘనశ్యామ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

'కూటమి అభ్యర్థులను గెలిపించాలి'



86వ వార్డులో ప్రచారం చేస్తున్న కూటమి నాయకులు

కూర్మన్నపాలెం, మే 3: జగన్ అధర్మ పాలనను తరిమికొట్టండి-చంద్రబాబు ధర్మ పాలనకు పట్టం కట్టండంటూ టీడీపీ 86వ వార్డు ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ కూటమి నాయకులతో కలిసి శుక్రవారం రాజీవ్‌నగర్, రాసాలమ్మ కాలనీ, వుడా నగర్‌లలో ప్రచారం నిర్వహించారు. గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావును, విశాఖ ఎంపీ అభ్యర్థిగా ఎం.శ్రీభరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జనసేన వార్డు ఇన్‌చార్జి కాదా శ్రీను మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గణపతి, రామారావు, రుక్మిణీ, బుజ్జమ్మ, జగదీశ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: అగనంపూడి పరిసర ప్రాంతాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ప్రచారం చేపట్టారు. స్థానికంగా గల దుకాణ సముదాలకు వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు వైసీపీ అరాచకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు గొల్లవిల్లి వెంకటరావు, కె.జగదీశ్, సత్యారావు, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచుతామని హామీ ఇవ్వాలి

అనంపూడి, మే 3: ఈపీఎఫ్-95 పెన్షనర్లకు పింఛన్లను పెంచుతామని ప్రధాన రాజకీయ పార్టీలు స్పష్టమైన హామీ ఇవ్వాలని అగనంపూడి పెన్షనర్ల సంఘం కన్వీనర్ గుదే సుశీల గజేంద్రరావు కోరారు. శుక్రవారం స్థానికంగా పింఛన్‌దారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షన్ పెంపు కోసం ఎనిమిదేళ్లుగా పోరాటాలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సంఘం ప్రతినిధులు బి.సత్యనారాయణ, హరిబాబు, ఈశ్వరరావు, రామకృష్ణ, సన్యాసిరావు, డి.సన్యాసిరావు, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 24, టమాటా 22,వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజీ 26, క్యారెట్ 32, దొండకాయలు 28, బంగాళదుంపలు 27, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 150, మునక్కాడలు (కిలో) 36, బరబాటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 30, దోసకాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 44, కీరదోస 28, క్యాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 40, కంద 60, దేముడుచిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	450
విజయనగరం	454
శ్రీకాకుళం	454

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	123
ఫారం ధర	--	143
విత్ స్కిన్	--	256
స్కిన్‌లెస్	--	266

మరికొన్ని సిటీ వార్తలు | పేజీ Iలో..



రోడ్ షోలో ప్రజలకు నమస్కారం చేస్తున్న బాలకృష్ణ



బాలకృష్ణ అభిమానులు, టీడీపీ కార్యకర్తలతో కిటకిటలాడుతున్న గోపాలపట్నం మెయిన్ రోడ్డు

బాలకృష్ణ రోడ్ షోకు విశేష స్పందన

కిక్కిరిసిన గోపాలపట్నం మెయిన్ రోడ్డు

గోపాలపట్నం, మే 3: హిందూపురం ఎమ్మెల్యే సినీనటుడు నందమూరి బాలకృష్ణ గోపాలపట్నంలో చేపట్టిన రోడ్ షోకు విశేష స్పందన లభించింది. శుక్రవారం రాత్రి బాలకృష్ణ రోడ్ షో గోపాలపట్నంలో ఉన్నట్టు తెలియడంతో పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది అభిమానులు, టీడీపీ కార్యకర్తలు ప్రధాన రహదారికి తరలివచ్చారు. బాలకృష్ణ రాకకు గంట ముందే అధిక సంఖ్యలో అభిమానులు, టీడీపీ కార్యకర్తలు తరలిరావడంతో గోపాలపట్నం మెయిన్ రోడ్డు కిక్కిరిసిపోయింది. రాత్రి ఎనిమిదిన్నరకు ఆయన వాహనం ఇక్కడకు రావడంతో ఒక్కసారిగా జై బాలయ్య అంటూ అభిమానులు నినాదాలు చేశారు. టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి, ఎమ్మెల్యే పి.గణబాబు తమ నివాసం వద్ద బాలకృష్ణను గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బాలకృష్ణ రోడ్ షోతో రహదారి స్తంభించిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడకుండా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.



నరవలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు



రమేశ్‌బాబు సతీమణి మహాలక్ష్మికి హారతిస్తున్న మహిళలు

జగన్‌కు ఇవే చివరి ఎన్నికలు

జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, మే 3: ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచేసిన సీఎం జగన్‌కు ఇవే చివరి ఎన్నికలు అని జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. 88వ వార్డు పరిధిలోని వెదుళ్ల నరవ, నరవ ప్రాంతాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారని, అందువల్ల కూటమి విజయం తథ్యమన్నారు. పెందుర్తి తనకు తల్లిలాంటిదని,రాజకీయ జన్మనిచ్చిన పురిటిగడ్డలాంటి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. ఎమ్మెల్యేగా తనను, అనకాపల్లి బీజేపీ ఎంపీగా సీఎం రమేశ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కాగా అడుగడుగునా పంచకర్లకు మహిళలు హారతులిచ్చి, పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, నాయకులు ఒబ్బిన శ్రీకాంత్, ఇందల రమణ, తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

సబ్బవరం: రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన పెందుర్తి అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. 88వ వార్డు, మండలంలోని నంగినారపాడు, అజనగిరి, గంగవరం ప్రాంతాల్లో చేపట్టిన ప్రచార కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్లలో రాష్ట్రం ఇరవై ఏళ్లు వెనక్కి పోయిందని, ఏపీ మళ్లీ గాడిలో పెట్టే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసమే జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయన్నారు. వైసీపీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇందలి వెంకటరమణ, కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, ఎం.దేముడు, గొర్లి రమణ, రాజాన పైడిరాజు, దాసరి రమణ, బొబ్బరి కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

పంచకర్ల సతీమణి మహాలక్ష్మి ప్రచారం

వేపగుంట: జీవీఎంసీ 93వ వార్డు పరిధి ప్రహ్లాదపురం సమీపంలోని సింహాద్రినగర్, భరత్‌నగర్ ప్రాంతాల్లో జనసేన పార్టీ పెందుర్తి అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు సతీమణి మహాలక్ష్మి ఎన్నికల ప్రచారం చేశారు. కూటమి మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. తన భర్తను ఎమ్మెల్యేగా, అనకాపల్లి బీజేపీ ఎంపీగా సీఎం రమేశ్‌ను గెలిపించాలని కోరారు. పలుచోట్ల మహిళలు మంగళహారతులిచ్చి ఆమెకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తి కన్నా, నాయకులు ఎస్.శోభ, రాపర్తి శైలజ, గంగ వరహాలు, ఆదిబాబు, నూకరాజు, అప్పారావు, చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.



89వ వార్డులో ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్



ప్రచారంలో మహిళకు నమస్కారం చేస్తున్న ఆనంద్‌కుమార్

'పశ్చిమ'ను అభివృద్ధిపథంలో నడిపిస్తా..

ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి

వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం, మే 3: ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 'పశ్చిమ'ను అభివృద్ధిపథంలో నడిపిస్తానని వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 89వ వార్డు పరిధి కొత్తపాలెంలోని సూర్యానగర్, ఖారవేలనగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ గడిచిన ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ 'పశ్చిమ' అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. వైసీపీ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి గోపి, నాయకులు దొడ్డి కిరణ్, కొత్తపాలెం పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కొత్తపాలెం నాగేంద్రకాలనీలో ముస్లింలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ కూటమి విధానాల వల్ల ముస్లింలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ముస్లింల మైనారిటీల రిజర్వేషన్ల అమలులో వైసీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైసీపీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామంలోని ముస్లింలు, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్

మసీదులను సందర్శించిన ఆనంద్‌కుమార్

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలోని పలు మసీదులను వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సందర్శించడంతో పాటు ముస్లిం పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 58వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను తాను గుర్తించానని, వాటిని దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీఎం జగన్ ముస్లింల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని, అందువల్ల వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్నప్పుడే ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. వైసీపీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తుందన్నారు. అనంతరం పలువురు ముస్లిం పెద్దలు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు.

59వ వార్డులో 'ఆడారి' సోదరి ప్రచారం

గ్రేటర్ 59వ వార్డులో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి ప్రచారం చేపట్టారు. వార్డు పరిధిలోని ములగాడ హౌసింగ్‌కాలనీలో ఆమె ఇంటింటికీ వెళ్లి వైపీపీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా తన సోదరుడైన ఆనంద్‌కుమార్‌తో పాటు ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలను గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీయూసీ 'పశ్చిమ' అధ్యక్షుడు పుర్రె సురేష్ యాదవ్, వైసీపీ వార్డు అధ్యక్షుడు రేవల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవ వేంకటేశ్వరస్వామి వార్షికోత్సవాలు ప్రారంభం

పెదగంట్యాడ, మే 3: ఇక్కడి హౌసింగ్ బోర్డు కాలనీలో వైభవ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీవారికి సుప్రభాత సేవ అనంతరం ప్రత్యేక పూజలు, శ్రీదేవి, భూదేవిలకు అభిషేకాలు చేశారు. శనివారం స్వామివారిని 108 కలశాలతో అభిషేకించనున్నారు. ఆ తర్వాత శ్రీవారిని పట్టు వస్త్రాలతో అలంకరించాక కల్యాణం, సుదర్శనహోమం, చక్రస్నానం వంటి పూజాది కార్యక్రమాలను నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న సమారాధన చేపట్టనున్నారు. ఆదివారం స్వామివారిని పురవీధుల్లో ఊరేగిస్తారు.

నాయుడుతోటలో లక్ష్మీగణపతి హోమం

వేపగుంట: ఇక్కడి నాయుడుతోట కృష్ణానగర్‌లో ఉన్న శ్రీలక్ష్మీగణపతిస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయడంతో పాటు లక్ష్మీగణపతి శాంతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. వందలాది సాయంత్రం ఆలయంలో సామూహిక భక్తి గీతాలను ఆలపించారు.

నేటి నుంచి శ్రీవారి మహా కుంభాభిషేక ఉత్సవాలు

కూర్మన్నపాలెం, మే 3: వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్‌సిటీలోని శ్రీవారం ఆలయంలో శనివారం నుంచి ఆరో తేదీ వరకు మహా కుంభాభిషేక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్ వీవీ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. వేంకటేశ్వరస్వామి పూజాది కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనవలసిందిగా కోరారు.

లక్ష్మీపురంలో చలివేంద్రం ప్రారంభం

పెందుర్తి-రూరల్, మే 3: జీవీఎంసీ 95వ వార్డు పరిధి లక్ష్మీపురం బస్టాండ్ కూడలిలో గల వీరాంజనేయస్వామి ఆలయం వద్ద శుక్రవారం చలివేంద్రాన్ని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఆళ్ల ఈశ్వరరావు ఏర్పాటు చేశారు. తొలిరోజు వందలాది మందికి మజ్జిగను పంపిణీ చేశారు. వేసవి ముగిసేంత వరకు ఈ చలివేంద్రాన్ని కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.



కూర్మన్నపాలెంలోని దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న విమల

తెలుగోడి హక్కుల జోలికొస్తే ఊరుకోం

ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు విమల

కూర్మన్నపాలెం, మే 3: తెలుగోడి హక్కుల జోలికొస్తే సహించేది లేదని, విశాఖ ఉక్కును అమ్మేవాడిని.. కొనేవాడిని బంగాళాఖాతంలో కలిపేస్తామని ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు విమల అన్నారు. కూర్మన్నపాలెంలోని ఉక్కు కార్మికుల దీక్షా శిబిరానికి శుక్రవారం ఆమె విచ్చేసి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన స్టీల్‌ప్లాంటును పరిరక్షించుకుంటామన్నారు. విశాఖ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కల్పతరువైన స్టీల్‌ప్లాంటును కారుచౌకగా కార్పొరేట్ సంస్థలక విక్రయించే హక్కు కేంద్రానికి ఎవరిచ్చారన్నారు. దేశ సంపదను కాపాడుకునేందుకు పోరాటాలే శరణ్యమన్నారు. గాజువాక సీపీఎం అభ్యర్థి జగ్గునాయుడు మాట్లాడుతూ ఉక్కు ప్రైవేటీకరణ అంశాన్ని కేంద్రంతో చర్చించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, వరసాల శ్రీనివాసరావు, పరంధామయ్య, ఎస్.రామారావు, రామస్వామి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

కూటమి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మే 3: రాష్ట్రంలో రానున్నది కూటమి ప్రభుత్వమేనని, కూటమి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. కొత్త గాజువాకలోని జీబీఆర్ కాంప్లెక్స్‌లో 64, 65, 66, 75 వార్డుల టీడీపీ, జనసేన, బీజేపీ పోలింగ్ బూత్‌ల ఇన్‌చార్జిల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన సీఎం జగన్ అవినీతి సొమ్ముతో ఓటర్లను కొనాలని, భయపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. వైసీపీ అరాచక పాలనను భూస్థాపితం చేసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. కూటమి విజయంలో బూత్ ఇన్‌చార్జిలు కీలకంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వ అసమర్థత, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. వైసీపీ హయాంలో గాజువాకలో ఏ అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. అన్ని వర్గాలపై దాడులు, గాజువాకలో భూ కబ్జాలు పెరిగిపోయాయని పల్లా పేర్కొన్నారు. జనసేన పార్టీ గాజువాక ఇన్‌చార్జి కోన తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీని గద్దె దింపాలన్నారు. కూటమి అభ్యర్థుల విజయంలో బూత్ ఇన్‌చార్జిల పాత్ర చాలా కీలకమన్నారు. బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ వైసీపీ భౌతిక దాడులకు పాల్పడే ప్రమాదమున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ సమావేశంలో టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, దల్లి గోవిందరెడ్డి, నాయకులు గంధం వెంకటరావు, గడసాల అప్పారావు, కరణం కనకారావు, పులి వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గపువానిపాలెంలో 'పల్లా' సతీమణి లావణ్య ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు సతీమణి లావణ్య

కూర్మన్నపాలెం: తెలుగుదేశం పార్టీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఆయన సతీమణి లావణ్య శుక్రవారం 87వ వార్డు పరిధి దుగ్గపువానిపాలెంలో ఇంటింకీ వెళ్లి ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇక్కడి నూకాలమ్మ ఆలయంలో ఆమె పూజలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరానగర్‌లో గజమాలతో గణబాబును సత్కరిస్తున్న అభిమానులు

కూటమి మేనిఫెస్టోతో ప్రజలందరికీ మేలు

తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు

గోపాలపట్నం, మే 3: తనను మళ్లీ గెలిపిస్తే నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజక వర్గ అభ్యర్థి,ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. 92వ వార్డు ఇందిరానగర్ పరిసర ప్రాంతాల్లో గణబాబు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని, అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరేలా కూటమి మేనిఫెస్టో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి పథకాలతో పాటు రైతులు, విద్యార్థులు, మహిళలు, స్వయం సహాయక సంఘాలకు మేలు జరుగుతుందన్నారు. ఇంటింటికీ వెళ్లి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను, కొండవాలు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. తనను గెలిపిస్తే సింహాచలం దేవస్థాన భూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో ఆఖరికి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని విమర్శించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లపువానిపాలెంలో గంటా రవితేజతో కలిసి ప్రచారం



గంటా రవితేజతో కలిపి ప్రచారం చేస్తున్న గణబాబు

గ్రేటర్ 89వ వార్డు.. భీమిలి నియోజకవర్గ పరిధి ఎల్లపువానిపాలెంలో టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావును గెలిపించాలంటూ ఆయన తనయుడు గంటా రవితేజతో పాటు 'పశ్చిమ' అభ్యర్థి గణబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ 'భీమిలి' అభివృద్ధికి గంటా శ్రీనివాసరావు ఎంతో కృషి చేశారని, మే 13న జరగనున్న ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గంటా రవితేజ మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయంతోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తన తండ్రిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికుల సంక్షేమానికి ఇంటక్ కృషి

అక్కిరెడ్డిపాలెం, మే 3: దేశంలో ప్రభుత్వరంగ పరిశ్రమలను పరిరక్షించడంతో పాటు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నది ఇంటక్ మాత్రమేనని బెల్ హెచ్‌పీవీపీ ఇంటక్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు అన్నారు. ఇంటక్ 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని బెల్ హెచ్‌పీవీపీలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటక్ పతాకాన్ని బాబూరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వారాడ ఆనందరావు, జీటీపీ ప్రకాశ్, సీహెచ్ సీతన్నాయుడు, సీహెచ్ మురళీశ్వరరావు, చిట్టిబాబు, పీవీ అప్పారావు, ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మసీదు ఎదుట ప్రచారంలో వంశీకృష్ణ



పవన్ కల్యాణ్‌తో మహేష్‌బాబు ఫ్యాన్స్ ప్రతినిధులు



జనసేనలో చేరిన కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్లు శేషులత, అమ్మాజీ

ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి

» 'దక్షిణం' జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

మహారాణిపేట, మే 3: ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మహారాణిపేట 29వ వార్డులో మక్కా మసీదులో వంశీకృష్ణ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనలకు విచ్చేసిన ముస్లింలకు పేరు పేరునా ఆత్మీయంగా పలకరించారు. తన గుర్తు గాజుగ్లాసు, ఎంపీ అభ్యర్థి భరత్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు వంశీకృష్ణ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ముస్లిం సోదరుల తో పాటు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలు వంశీని సన్మానించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

జనసేన పార్టీకి మహేష్ బాబు ఫ్యాన్స్ మద్దతు

వంశీకృష్ణకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్టు విశాఖ సిటీవైడ్ కృష్ణా అండ్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ తెలిపింది. శుక్రవారం అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది రాజశేఖర్, ఉపాధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్‌లు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ పూర్తి మద్దతును తెలిపారు. సంఘ సభ్యులంతా కూటమి అభ్యర్థుల ను గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే, సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దీనిపై పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు.

పవన్ సమక్షంలో జనసేనలో చేరిన మాజీ కార్పొరేటర్లు

జగదాంబ కూడలి, మే 3: జనసేన పార్టీలో నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్లు ఆపార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో గురువారం ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లుగా పనిచేసిన శేషులత, నారా అమ్మాజీ దంపతులు, ఆటో రాజు పాత (27 వార్డు) వైసీపీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి 37వ వార్డుకుచెందిన చింతపల్లి సత్యవతి దక్షిణ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ నేతృత్వంలో పార్టీలో చేరారు. పవన్ కల్యాణ్ వారందిరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్ నిరంకుశ పోకడలతో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన దక్షిణ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు అత్యధిక మెజార్టీ కోసం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులతోపాటు కూటమి ప్రతినిధులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరులతో విష్ణుకుమార్‌రాజు



సీతమ్మధార పరిధిలో ప్రచారం..

వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి

» ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం, మే 3 : వైసీపీ ప్రభుత్వ దుర్మార్గ పాలనకు చరమ గీతం పాడాలని ఉత్తర నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు పిలుపునిచ్చారు. గ్రేటర్ 44వ వార్డు పెద్దూరు మసీదు వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకంగా పాలనసాగించడంతో ప్రజలంతా తీవ్ర కష్టాలు పడ్డారన్నారు. ఈ స్థితిలో ఇబ్బందులు తొలగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించేందుకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్నికల కో ఆర్డినేటర్ మహ్మద్ నజీర్, ఎన్.రఘునాథ్, కొయిలాడ వెంకటేశ్, పడాల పరమేశ్వరరావు పాల్గొన్నారు. విష్ణుకుమార్‌రాజుకు మద్దతుగా 46వ వార్డులో ఆయన కుమార్తె శ్యామల దీపిక విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు. 2014లో ఐదేళ్లపాటు విష్ణుకుమార్‌రాజు ఎమ్మెల్యేగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. మరల విష్ణుకుమార్‌రాజు ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిన్ని పథకాలు ప్రవేశపెడతారని చెప్పారు. ఈ నేపథ్యంలో కమలం గుర్తుపై ఓటు వేసి విష్ణుకుమార్‌రాజు గెలిపించాలని కోరారు.

కంచరపాలెం: ఉత్త నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌ను గెలుపించాలని ఆయన అల్లుడు, బీజేపీ నేత సునీల్ అగర్వాల్ పేర్కొన్నారు. 47వ వార్డు పరిధి కప్పరాడ,పెదకొత్తూరు,అరుంధతీనగర్ ప్రాంతాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. వార్డ్ ఇన్‌చార్జి దీనం కొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో జరిగి ఈ ప్రచారంలో జి.అరుణ్‌బాబు,మోర్తారాజారావు,అప్పలరాజు,కాంతారావు పాల్గొన్నారు.

మురళీనగర్: విష్ణుకుమార్ రాజుకు మద్దతుగా టీడీపీ వార్డు అధ్యక్షులు సనపల.వరప్రసాద్ అధ్వర్యంలో జరిగిన ప్రచారం చేశారు. మురళీనగర్ సెక్టార్‌లలో ఇంటింటికి వెళ్లి కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.

సీతమ్మధార: ఉత్తరం కూటమి అభ్యర్థి విష్ణుకుమార్ రాజును గెలిపించాలని టీడీపీ 24వ వార్డు అధ్యక్షురాలు బర్ల పద్మలత కోరారు.వార్డు పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని కాలనీ, నక్కవానిపాలెం 60 అడుగుల రోడ్డు, క్రాంతినగర్ తదితర ప్రాంతాల్లో విష్ణుకుమార్‌రాజు ప్రచారం చేశారు. జనసేన, బిజెపి, టిడిపి నాయకులు పెద్ద ఎత్తుతో పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఉమ్మడి మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. విష్ణుకుమార్ రాజు పలువురి నాయకులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్స్ అథ్లెట్స్‌కు అభినందనలు



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

మాధవధార, మే 3 ; ముంబైలో గత నెలాఖరున జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పాల్గొని సత్తా చాటిన విశాఖ క్రీడాకారులకు వెటరన్ వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తరపున సత్కరించారు. మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స పార్కులో శుక్రవారం ఏర్పాటు చేసిన సభలో వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. 200 మీటర్ల నడకలో స్వర్ణ పతకం సాధించిన డి.సరోజిని, రజిత, కాంస్య పతకాలను సాధించిన అథ్లెట్స్ బి.వి జయలక్ష్మి, టి.సుధాకర్, ఎస్.దుర్గ, పాటిల్, తాతారావులకు ప్రశంసిస్తూ మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో వెటరన్ అథ్లెట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్వీసుధాకర్, శ్రీనివాస్, కమల్ తదితరులు హాజరయ్యారు.

ఉత్సాహంగా చెస్ శిక్షణ



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

మురళీనగర్, మే 3 ; గ్రేటర్ 50వవార్డు వాకర్స్ క్లబ్‌లో బాలలకు వేసవి ఉచిత చెస్ క్రీడా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. మే 4వ తేదీ వరకు కొనసాగే శిబిరంలో చెస్ మాస్టర్ ఉమాపతి బాలలకు ఆటలో మెలకువలు నేరిస్తున్నారు. రోజూ సాయంత్రం 5 నుంచి 6.30 గంటల వరకు వాకర్స్ క్లబ్ కళా వేదిక వద్ద శిక్షణ కొనసాగుతోంది. బాలలు ఎవరి చెస్ బోర్డుని మాత్రం వాళ్లు సమకూర్చుకుని హాజరవుతున్నారు. ఈసందర్భంగా చెస్ మాస్టర్ ఉమాపతి మాట్లాడుతు, చెస్ ఖరీదైన గేమ్‌గా మారుతున్న నేపథ్యంలో వాకర్స్‌క్లబ్ ఏటా ఉచిత శిక్షణలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. క్లబ్ అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి, కార్యదర్శి పి.చెల్వరాజుల సహకారంతో తాను కూడా పూర్తిగా ఉచిత బోధిస్తున్నట్టు తెలిపారు. పరిసర ప్రాంతాల నుంచి 80 మంది వరకు బాలలు శిబిరానికి హాజరవుతున్నారు. చివరి రోజు ప్రోత్సాహక బహుమతులు అందిస్తారు.

పైడిమాంబ జాతర మహోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

సీతంపేట, మే 3: సీతంపేటలోని గ్రామ దేవత మూడుగుళ్ల అమ్మవారి ఆలయలో వెలసిన పైడిమాంబ అమ్మవారి మహోత్సవ పం డగ బ్రోచర్‌ని శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. అమ్మవారి పండగ చాటింపు జూన్ 9న, పదోతేదీన తొలేళ్లు, జూన్ 11న ప్రధాన పండగ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి సారిపిల్లి గంగరాజు తెలిపారు. అమ్మవారి ఆలయంకి ప్రత్యేకంగా రంగులతో అలంకరించి పండుగ ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బోర ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నమ్మి వెంకట్, కోశాధికారి బోరా రమణ, వారాధి శ్రీను, సానబోయిన సురేష్, మంచిపిల్ల ఆదిబాబు, పండుగ ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇసరపు రాజేష్‌బాబు, ఆలయ అర్చకులు శివగణేష్ శర్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రచారంలో కరపత్రం అందిస్తున్న కేకే రాజు



విశ్వతేజ పాఠశాలలో మాట్లాడుతున్న దృశ్యం

అందుబాటులో ఉంటా.. సేవలందిస్తా

» వైసీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు

సీతమ్మధార, మే 3: ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని వైసీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. జీవీఎంసీ 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో నరసింహనగర్ ప్రాంతంలో ప్రచారం చేపట్టారు. స్థానిక ప్రజలు ఆయనకు హారతులు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాల చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా నరసింహనగర్ ప్రాంతంలో గిరి ప్రదర్శనకు వెళ్లే రోడ్డు, ఇతర రోడ్డు, డ్రైన్స్ పార్కులు అభివృద్ధి చేసినట్టు చెప్పారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో రూ. 1500 కోట్ల పెట్టుబడితో ప్రఖ్యాత రహేజా గ్రూప్ వారి ఇనార్బిట్ మాల్ తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా 15వేల మందికి ఉపాధి లభించనుందన్నారు. వైసీపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిందన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయనుందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ ఛైర్మన్‌లు, డైరెక్టర్‌లు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వతేజలో టీచర్స్, పేరెంట్స్‌తో ఆత్మీయ సమావేశం

అక్కయ్యపాలెం, మే 3 : గ్రేటర్ 55వ వార్డు తాటిచెట్లపాలెంలోని విశ్వతేజ పాఠశాలలో ఉపాధ్యాయులు, పేరెంట్స్‌తో ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అందరూ తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి శ్రీనివాస్, కేవీఎన్ శశికళ, నాయకులు దుప్పలపూడి శ్రీనివాస్, శివగణేష్, గంగా మహేష్, అంబటి శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారుల ఇష్టారాజ్యం

» సెల్లార్ల పార్కింగ్ లేకుండానే వ్యాపారాలు

» ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఇరువైపులా పార్కింగ్ సమస్య

డాబాగార్డెన్స్, మే 3: ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఇరువైపులా ఇష్టానుసారంగా వ్యాపార కార్యకలాపాలుసాగిస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. టీఎస్సార్ కాంప్లెక్స్ రోడ్డు నుంచి ఖజానా జ్యూవలరీ వరకు, అక్కడినుంచి యూనియన్ బ్యాంకు వరకు జ్యూవలరీ షోరూంలు, బట్టల దుకాణాలు, బుక్స్, స్టేషనరీ షాప్‌లు ఇతరత్రా వాణిజ్య సముదాయాలున్నాయి. ఈ షాపుల వద్దకు వినియోగదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆయా దుకాణదారులు ఏ మాత్రం పార్కింగ్ సదుపాయం కల్పించకపోవడంతో రోడ్డుపైనే వాహనాలను, కార్లను పార్కింగ్ చేయాల్సిన దుస్థితి నెలకొంటోంది. షాపులకు వెళ్లి వచ్చే లోపు..ట్రాఫిక్‌పోలీసులు రోడ్డుపై ఉన్న వాహనాల ఫొటోలు తీసి ఈ చలానాలు రాస్తుండడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. ఇలా వచ్చివెళ్లివచ్చినాసరే జరిమానాలు రాసేస్తున్నారంటూ వాపోతున్నారు. పార్కింగ్ సదుపాయం కల్పించాలని దుకాణదారులను అడగాలని, తమకు జరిమానాలు వేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బుక్‌షోరూం, జ్యూవలరీ ఇతరత్రా జ్యూస్‌సెంటర్లు తదితర వాణిజ్య సముదాయాలకు వచ్చే వెళ్లే సమయంలో సరైన పార్కింగ్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.



టీఎస్సార్ కాంప్లెక్స్ ఎదురుగా రోడ్డుపైన నిలిపిన వాహనాలు

'బంగారు భవిష్యత్తుకు ఓటే ఆయుధం'

మద్దిలపాలెం, మే 3: బంగారు భవిష్యత్తుకు ఓటే ఆయుధమని దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్ చెప్పారు. శివాజీపాలెంలోని తన కార్యాలయంలో శుక్రవారం పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వంశీకృష్ణ ఓట్‌ఫర్ బెటర్ ఫ్యూచర్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతీ ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ జాతీయ కార్యదర్శి పీఎల్‌కే మూర్తి, విశాఖ చాప్టర్ అధ్యక్షుడు నరసింహం, శర్మ, వి.యప్రసాద్, మార్టిన్ పాల్గొన్నారు.

టీడీపీలోకి మత్స్యకార యువత

మహారాణిపేట, మే 3: తెలుగుదేశం పార్టీలో పలువురు మత్స్యకార యువత చేరారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో సౌత్ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును ము ఖ్యమంత్రిని చేయటమే లక్ష్యమన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, ఎంపీగా శ్రీభరత్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. పెంటయ్య మాస్టారు, అయ్యప్ప, తాతాజీ, కొర్లయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'వైసీపీ మూకల దాడి దారుణం'

మహారాణిపేట, మే 3: మచిలీపట్నంలో విశ్వబ్రాహ్మణ కర్రి మహేష్ కుటుంబంపై వైసీపీ మూకలు దాడికి పాల్పడడం దారుణమని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్, టీడీపీ నాయకుడు గోడి నరసింహాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ చట్టం ద్వారా విశ్వ బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలని కోరారు, మచిలీ పట్నం లో విశ్వ బ్రాహ్మణ కుటుంబీకులుపై వైసిపి రౌడీ మూకలు దాడి చేసి అవమానకర రీతిలో వ్యవహరించినట్టు పేర్కొన్నారు. బాధిత కుటుం బానికి న్యాయం జరగకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేయటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు ఈ సమావేశంలో నగర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముదపాక రవి, ప్రధాన కార్యదర్శి బ్రహ్మాజీ, వర్కింగ్ ప్రెసి డెంట్ పక్కి కొండలరావు, ఈర్ని ప్రకాష్, కుప్పిలి మణి, పెదగాడి గోపి , చిప్పాడ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

'భారీ' అవగాహన!



బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన భారీ ఓటింగ్ యంత్రం నమూనా

సార్వత్రిక ఎన్నికల్లో నగర వాసులంతా ఓటింగ్‌లో పాల్గొనేలా విశాఖ జిల్లా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నం బీచ్ రోడ్డులో పెద్ద ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాట్ (బొమ్మలను) అమర్చారు. ఇవి ఆ రహదారిలో ప్రయాణించే వారి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నూరు శాతం ఓటింగ్ జరగడానికి ఇది సహకరిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

భూములు దోచేస్తున్న దుష్ట చతుష్టయం

... 7వ పేజీ తరువాయి

ఆర్థిక భారాన్ని మోపుతున్నాడన్నారు. కోడికత్తి, బాబాయ్ గొడ్డలి, గులకరాయి డ్రామాలతో ప్రజలను మభ్యపెట్టే యత్నాన్ని జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నాడన్నారు. మూడు రాజధానులంటూనాటకాలాడిన జగన్..చివరికి ఒక్క రాజధాని కూడా లేకుండా చేశాడన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రశ్నించే గొంతుకలను నొక్కడం, ఎదురుతిరిగిన వారిపై దాడులు చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. జగన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం గాడిన పడాలంటే చంద్రబాబు అధికారంలోకి రావడం తప్పనిసరన్నారు. లోటు బడ్జెట్‌తో ఏర్పాటైన రాష్ట్రాన్ని ఆయన అభివృద్ధిలో పరుగులు పెట్టించారని, తలసరి ఆదాయం పెరిగేలా చేశారన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందేందుకు కొందరు నేతలు యత్నిస్తున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని ప్రజలకు సూచించారు.

మేనిఫెస్టోతో ప్రజల జీవితాల్లో వెలుగులు..

తెలుగుదేశం పార్టీ అంటేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటే పార్టీ అని బాలకృష్ణ పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేవిధంగా మేనిఫెస్టో విడుదల చేశామన్నారు. గురజాడ, శ్రీశ్రీ వంటి ప్రముఖులు పుట్టిన పుణ్యనేల, కళలకు కాణాచీ ఈ ప్రాంతమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఎంతో సౌమ్యులు, విజ్ఞులు అని, ఆలోచించి ఓటేయాలన్నారు.

ఎంవీవీ, కేకే రాజుపై విమర్శలు..

విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ రాష్ట్ర అభివృద్ధి, విశాఖకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో చర్చించిన దాఖలాలు లేవని, తప్పుడు పత్రాలతో సీబీసీఎన్‌సీ భూములు కొట్టేసే ప్రయత్నం చేశారని బాలకృష్ణ విమర్శించారు. ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి కేకే రాజు గూండాయిజం, అరాచకాలు మితిమీరుతున్నాయని, భూ కబ్జాలు చేస్తాడన్నారు. అతని గురించిన తెలిసిన ప్రజలు అభివృద్ధి కావాలో, అరాచకం కావాలో తేల్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థులు వెలగపూడి రామకృష్ణబాబు (తూర్పు), గణబాబు (పశ్చిమ), విష్ణుకుమార్‌రాజు (ఉత్తరం) పాల్గొన్నారు. సభలో బాలకృష్ణ తనదైన శైలిలో డైలాగ్‌లు, మేనరిజంతో అభిమానులను అలరించారు. విశాఖలో అత్యధికంగా సినిమాలు షూటింగ్ చేశానని, తాను ఇక్కడ షూటింగ్ చేసినన్ని సినిమాలు మరే హీరో చేయలేదని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రకు వస్తే తనలోని నెత్తురు మరుగుతుందన్న మాటలకు సభకు హాజరైన ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

బాలయ్యకు బ్రహ్మరథం

... 7వ పేజీ తరువాయి

బాలకృష్ణకు ఇవ్వగా.. వారిని ఆప్యాయంగా తీసుకుని ముద్దుపెట్టి ఆశీర్వచనాలు అందిస్తూ ముందుకుసాగారు. ఆరిలోవ చివరి బస్టాప్ వద్ద రోడ్ షో ముగించిన బాలకృష్ణ అక్కడి నుంచి నేరుగా కంచరపాలెం మెట్టు వద్ద ఏర్పాటుచేసిన సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సభ అనంతరం కంచరపాలెం మెట్టు నుంచి ఎన్ఏడీ మీదుగా గోపాలపట్నం జంక్షన్ వరకూ రోడ్ షో సాగింది. అక్కడి నుంచి ఎస్.కోట నియోజకవర్గ పరిధిలోని కొత్తవలసలో నిర్వహించిన సభలో పాల్గొనేందుకు ఆయన వెళ్లారు. రోడ్ షోలో బాలకృష్ణ వెంట కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థులు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, విష్ణుకుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు. రోడ్ షోలో భాగంగా ఓపెన్ టాప్ వాహనంలో నిలబడి బాలకృష్ణ తనదైన శైలిలో చేసిన పలు విన్యాసాలు అభిమానులను అలరించాయి. మైక్ పైకి విసిరి పట్టుకోవడం, కళ్లద్దాలను తనదైన శైలిలో పైకి విసిరి జేబులో పడేలా చేయడం వంటివన్నీ చూసిన అభిమానులు పులకించిపోయారు. జై బాలయ్య నినాదాలతో హోరెత్తించారు.

అదానీ పోర్టులో నేటి నుంచి ఆపరేషన్లు

... 7వ పేజీ తరువాయి

జాతీయ సంపద అని, బొగ్గు సరఫరా లోపం వల్ల దానికి నష్టం జరగడానికి వీల్లేదని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా, పోలీసు అధికారులు, పోర్టు యాజమాన్యంతో పాటు రెగ్యులర్, నిర్వాసిత కార్మికులు అందరికీ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వాసిత కార్మికుల తరఫున సీఐటీయూ కూడా ఈ కేసులో మరో పిటిషన్ వేయడంతో అందరికీ ఇదే వర్తిస్తుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో నాలుగో తేదీ నుంచి కార్మికులు విధులకు హాజరవుతామని సీఐటీయూ తెలిపింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం కార్మికులతో పోర్టు యాజమాన్యం చర్చించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది.

అస్మదీయులకు విస్కో నిధులు

... 7వ పేజీ తరువాయి

చేస్తున్నారని, ఆ తర్వాత ర్యాటిఫికేషన్ చేయించుకుంటున్నారని సమాచారం. ఈ అధికారికి ఎదురుచెప్పే ధైర్యం లేక బోర్డు సభ్యులు కూడా అడ్డగోలు ఖర్చులను ఆమోదిస్తున్నారని కొంతమంది అధికారులే చెబుతున్నారు.

ఇటీవల సదరు అధికారి బంగ్లాలో సహాయకుడిగా ఓ ప్రైవేటు వ్యక్తిని నియమించుకున్నారు. అతడికి విస్కో నుంచే జీతం చెల్లించడంతో విషయం బయటకు పొక్కింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. తాజాగా జీవీఎంసీకి గెస్ట్‌హౌస్ పేరుతో విశాలాక్షి నగర్‌లో ఒక ఐఏఎస్ అధికారి కుటుంబ సభ్యులకు చెందిన భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. ఐదంతస్తుల భవనానికి నెలకు రూ.20 లక్షలు అద్దె చెల్లించేలా ఒప్పందం చేసుకున్నట్టు టీడీపీ, జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఆ మొత్తాన్ని కూడా ప్రతి నెలా విస్కో నుంచే చెల్లించినట్టు జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు. జీవీఎంసీకి గెస్ట్‌హౌస్ అవసరమై అద్దె భవనం తీసుకోవాలనుకుంటే కచ్చితంగా కౌన్సిల్‌లో ప్రతిపాదన పెట్టి ఆమోదం పొందాలి. కానీ అవేమీ పాటించకుండానే ఒప్పందం చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పాటు గత ఏడాది ఏప్రిల్‌లో జరిగిన జి-20 సదస్సుకు సంబంధించి నగరంలో పచ్చదనం పెంపు, సుందరీకరణకు పనులను అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ చేపట్టింది. ఈ బిల్లులు ఆ సంస్థే చెల్లించాల్సి ఉంది. కానీ విస్కో నుంచి చెల్లించినట్టు విపక్ష నేతలు ఆధారాలతో సహా బయటపెట్టారు. విస్కో నిధులను కేవలం నీటి సరఫరాకు సంబంధించిన పనులకు మాత్రమే అదీ బోర్డు అనుమతితో వెచ్చించాల్సి ఉన్నప్పటికీ, ఆ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో కొంత మంది అధికారులే విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

పట్టాలెక్కని పర్యాటక రైలు

... 7వ పేజీ తరువాయి

అవతలి వైపున ఉండడం, అంత దూరం నడుచుకుంటూ వెళ్లే ఓపిక లేక చాలా మంది దానిని చూడకుండానే పర్యటన ముగించుకుంటున్నారు. ఇలాంటి వారి కోసం బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేశారు. టిక్కెట్ తీసుకొని ఎక్కితే తెలుగు మ్యూజియం వద్ద దించేవారు. ఇప్పుడు ఆ బ్యాటరీ కారు కూడా పాడై తుప్పల్లో చేరింది. సొంతంగా నడిపే శక్తి లేనప్పుడు మూడో పార్టీకి లీజుకు ఇస్తే పర్యాటకులకు ఇబ్బంది ఉండేది కాదని, ఎంతో ఆశతో వచ్చే పర్యాటకులను నిరాశ పరుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

భీమునిపట్నం, మే 3 : భీమిలి టౌన్ 11 కేవీ ఫీడర్, భీమిలి రూరల్ 11 కేవీ ఫీడర్ లైన్‌లను తాకుతున్న చెట్ల కొమ్మలు తొలగింపు పనుల దృష్ట్యా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4 వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్నబజారు, కీటీన్‌పేట, మామిడిపాలెం, రాయపాలెం, మరడపాలెం, ఎల్లమ్మపేట, బ్యాంక్ కాలనీ, మూలకుద్దు ప్రాంతాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలన్నారు.

ఆరిలోవ పరిధిలో...

ఆరిలోవ : ఫైనాపిల్ కాలనీ 11 కేవీ ఎస్ఎస్ ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఫైనాపిల్ కాలనీ, ముడసర్లోవ, శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం, ఎస్ఎస్ఎన్ నగర్, ఏఎన్ఎన్‌యూఆర్ఎం బ్లాకులు, సీబీడీ కార్యాలయం, గోల్ఫ్ క్లబ్ ఇండస్ ఆస్పత్రి ప్రాంతాలకు సరఫరా ఉండదన్నారు.

అలరించిన నాటికలు

మద్దిలపాలెం, మే 3 : పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో శుక్రవారం ప్రదర్శించిన నాటికలు అలరించాయి. చిలకలూరిపేటకు చెందిన మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్ నిర్వహించిన మంచం మీద పెళ్లి నాటకంలో కళాకారుల నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆమని నీ పయనమెక్కడ నాటకంలో సన్నివేశాలు అలరించాయి. ముందుగా నిర్వాహకులు రాంబాబు, పైడా కృష్ణప్రసాద్, శ్రీనివాస్,చలసాని కృష్ణప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి నాటికలను ప్రారంభించారు.

ఐటీబీఐ నిర్వహణ పట్ల సంతృప్తి



వెంకోజీపాలెం, మే 3 : ఏయూ ఇంక్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇక్యుబేషన్ (ఐటీబీఐ) కేంద్రాన్ని డీఎస్‌టీ నిపుణుల బృందం శుక్రవారం సందర్శించింది. ఈ సందర్భంగా బృంద ప్రతినిధులు డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ సీఎస్ యాదవ్‌కు ఇన్నోవేషన్ ఎంటర్‌ప్యూనర్‌షిప్ రంగాల్లో పనిచేస్తున్న విధానాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ వివరించారు. ఐటీ బీఐ-సీఈఓ రవి ఈశ్వరరావు గత ఏడాదిలో చేసిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి తదితర అంశాలను వివరించారు. స్టార్టప్ సంస్థల స్థాపనకు భవనాల అవసరం ఉందని, అందుకు అవసరమైన నిధులు డీఎస్‌టీ నుంచి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీబీఐ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య హెచ్. పురుషోత్తం, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, రీసెర్చ్-డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె. బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంకు కుర్చీలు వితరణ

భీమునిపట్నం, మే 3 : పట్టణంలోని కుమ్మరిపాలెం ఇండోర్ స్టేడియంకు ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం పది కుర్చీలను వితరణగా అందజేశారు. వాటిని స్టేడియం షటిల్ బ్యాడ్మింటన్ కోచ్ బీవీఎస్ ఫాల్గుణకు ఇచ్చారు. క్రీడాకారుల సౌకర్యార్థం కుర్చీలు అందజేసినట్టు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈకార్యక్రమంలో ఫాట్ ప్రతినిధులు కాళ్ల సన్నీ, ముసునూరి శ్రీనివాసరావు, మారోజు గోపి, కందివలస నరేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పించన్ల పంపిణీలో ఇబ్బందులు తొలగించాలి : సీపీఐ

తగరపువలస, మే 3 : పించన్ల పంపిణీలో ఇబ్బందులు తొలగించి, గతంలో మాదిరి పంపిణీ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు తగరపువలసలో సమావేశమయ్యారు. చిట్టివలస లేబర్ యూనియన్ కార్యదర్శి కొండపు ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అప్పలరాజు, అప్పలసూరి, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

ఎంవీపీ కాలనీ, మే 3 : మనం వేసే ఓటే మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని గ్రీన్ క్లైమేట్ సంస్థ కార్యదర్శి జేవీ రత్నం అన్నారు. శుక్రవారం ఆయన ఎంవీపీ కాలనీలోని పలు ప్రాంతాల్లో ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ సంస్థ ప్రతినిధి కృష్ణకుమారి, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి ఓటు హక్కుపై వ్యాపారులకు అవగాహన కల్పించారు.

సినిమా గైడ్

- **రత్నం :** జగదాంబ, శరత్, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** మెలోడి, శారద, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** సంగం, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 22, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 30, క్యాబేజ్ 22, క్యారెట్ 30, దొండకాయలు 28, బంగాళా దుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 144, బరబటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 30, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 48, కీరదోస 28, కాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 38, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	450
విజయనగరం	454
శ్రీకాకుళం	454

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	123
ఫారం ధర	--	143
విత్ స్కిన్	--	256
స్కిన్‌లెస్	--	266

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..



గంటాకు, ఆయన కుమారుడు రవితేజకు గజమాలతో స్వాగతం



ప్రచార సభలో మాట్లాడుతున్న గంటా శ్రీనివాసరావు



98వ వార్డులో గంటాకు వాటర్ మిలాన్లతో స్వాగతం

ప్రజలను దోచుకోవడానికే భూహక్కు చట్టం

- భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు
- అధికారంలోకి వచ్చాక పంచ గ్రామాల భూ సమస్య పరిష్కరిస్తామని హామీ
- 98వ వార్డులో విస్తృత ప్రచారం

సింహాచలం, మే 3 : రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అమల్లోకి తీసుకువచ్చిన భూహక్కు చట్టం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన 98వ వార్డులోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ పివి నరసింహం ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూహక్కు చట్టాన్ని తమ కూటమి వ్యతిరేకిస్తోందన్నారు. దాన్ని రద్దు చేసేందుకు కృషి చేస్తామన్నారు. నగరంలోని ఐదు అసెంబ్లీ స్థానాల పరిధిలో లక్షలాది మందిని ఇబ్బందులకు గురిచేస్తున్న పంచగ్రామాల భూ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తామని అడివివరం ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే గత నవంబరులో ప్రారంభించిన సింహాచలం బీఆర్‌టీఎస్ కారిడార్ పనుల్లో భాగంగా నష్టపరిహారాల విషయంలో అధికారుల నిర్లయంతో అనేక మంది నష్టపోయారని, వాటిని సరిచేసి అందరికీ సమన్యాయం చేస్తామని చెప్పారు. కాగా అడివివరం కూడలికి చేరుకున్న గంటాకు, ఆయన కుమారుడు రవితేజకు వార్డు టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాస్ సారథ్యంలో చామంతుల, బూడిద గుమ్మడి కాయల గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వార్డు జనసేన అధ్యక్షుడు మజ్జి సూరిబాబు, బీజేపీ అధ్యక్షుడు బసన అప్పలనాయుడు పాల్గొన్నారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని తిరగమనంలో పడేసి అభివృద్ధిని 20 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లిపోయిన జగన్‌మోహన్‌రెడ్డికి గుడ్‌బై చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.అధమ స్థాయికి చేరిన రాష్ట్రాభివృద్ధిని గాడిలో పెట్టాలంటే అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయకత్వం అవసరమని ప్రజలు గ్రహించారని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా కూటమి విజయానికి మద్దతు పలుకుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ప్రధాన ఉద్దేశంతో పవన్‌కల్యాణ్ చొరవతో కూటమి ఏర్పడిందన్నారు. 2014 ఎన్నికల్లో తనకు భీమిలి ప్రజలు ఇచ్చిన ఆదరణ మరిచిపోలేదని గుర్తుచేసూ..అప్పట్లో తాను విద్యాశాఖామంత్రిగా వుండగా, మూడు డీఎస్సీలు విజయవంతంగా నిర్వహించానన్నారు.

ఆనందపురంలో గంటా రవితేజ ప్రచారం

ఆనందపురం : మండలంలోని పెద్దిపాలెం, గండిగుండం పంచాయతీల్లో గంటా రవితేజ ప్రచారం నిర్వహించారు. పంచాయతీల్లోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వైసీపీ పాలనలో రాష్ట్రం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు.

ఎల్లపువానిపాలెంలో..

గోపాలపట్నం : జీవీఎంసీ 89వ వార్డు.. భీమిలి నియోజకవర్గ పరిధి ఎల్లపువానిపాలెంలో శుక్రవారం టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావును గెలిపించాలంటూ ఆయన తనయుడు గంటా రవితేజతో పాటు 'పశ్చిమ' అభ్యర్థి గణబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ 'భీమిలి' అభివృద్ధికి గంటా శ్రీనివాసరావు ఎంతో కృషి చేశారని, మే 13న జరగనున్న ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గంటా రవితేజ మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయంతోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు.



నేరేళ్లవలసలో మాట్లాడుతున్న ముత్తంశెట్టి



క్యాంప్ కార్యాలయంలో వైసీపీలో చేరిన కృష్ణా కాలనీవాసులు



జీరుపేటలో మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రజా సంక్షేమమే లక్ష్యం : ముత్తంశెట్టి

భీమునిపట్నం, మే 3 : వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు అంతా మంచే జరిగిందని, మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన యాతకుమ్మరిపాలెం, బ్యాంకు కాలనీ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2009, 2019 ఎన్నికల్లో తనను రెండుసార్లు భీమిలి ప్రజలు ఎంతో అభిమానంతో ఆదరించారని, ఐదేళ్ల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు తెలుసుకుని వెను వెంటనే పరిష్కరించానని చెప్పారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలను వలంటీర్లు, సచివాలయాల ద్వారా ప్రజల ముగింటకు తీసుకువచ్చారన్నారు. అర్హులందరికీ పథకాలు అందించాలన్న తపన పడే జగన్ కావాలో.. పింఛన్ల కోసం వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పే చంద్రబాబు కావాలో ప్రజలే నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. మీకు మంచి జరిగిందని భావిస్తే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంక్ కాలనీ జంక్షన్‌లో ఉంటున్న మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ బొండా నరసింహమూర్తి ఇంటికి వెళ్లి తమకు ఓటు వేయాలని, పది మందితో ఓటు వేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జీవీ ఎంసీ కోఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, నాయకులు ఎస్. కరుణాకర్‌రెడ్డి, శిల్లా వంశీరెడ్డి, ఎస్. సరళారాణి, జీరు పద్మ, అక్కరమాని రామునాయుడు, కొప్పల రమేష్, చిల్ల ప్రమీల, తదితరులు పాల్గొన్నారు. కాగా మూడో వార్డు కృష్ణాకాలనీకి చెందిన పలువురు యువకులు వైసీపీలో చేరారు. వారికి ముత్తంశెట్టి తన క్యాంపు కార్యాలయంలో కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ కాలనీ నాయకులు షేక్ బషీర్, కోండ్రు రామ సూరప్పడు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, గుండాసు మధునాయుడు, కుప్పిలి సాధూరావు పాల్గొన్నారు. 4వ వార్డులోని నేరేళ్లవలస, ఆర్‌పై అగ్రహారం, బోయిలూరు, నిడిగట్టు గ్రామాల్లోనూ ముత్తంశెట్టి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు ఆధ్వర్యంలో పలువురు యువకులు వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జగన్నాథ అప్పారావు, బూర రామకృష్ణ యాదవ్, బోయి సురేష్, జగన్నాథ శ్రీనివాస్‌రెడ్డి, బోర రమణారెడ్డి, జగన్నాథ అప్పలరాజు, మేరుగు చిన్నారావు, రమణారెడ్డి, అచ్యుతరావు పాల్గొన్నారు.

తగరపువలస : జగన్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించారని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రెండో వార్డులోని జీరుపేట, చిల్లపేట గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు అమలు చేసారని, అవి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు.



జాలారిపేట వద్ద పూల కుండీని కర్రతో కొడుతున్న బాలకృష్ణ, పక్కన వెలగపూడి, శ్రీభరత్, తదితరులు

మత్స్యకారులకు అండగా ఉంటాం

సినీ నటుడు నందమూరి బాలకృష్ణ

పెదవాల్తేరు/ఆరిలోవ, మే 3 : టీడీఆర్ మత్స్యకారులకు తప్ప ఇతరులకు ఎలా ఇస్తారని హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం పెదజాలారిపేటలో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. మత్స్యకారులకు టీడీపీ ప్రభుత్వం కల్పించిన హక్కులను రద్దు చేయాలని వైసీపీ చూస్తుందని ఆరోపించారు. కొన్నేళ్ల క్రితం ఏర్పడిన పెదజాలారిపేట మత్స్యకారులదేనని చెప్పారు. వారికి అండగా ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు ఉంటారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, వెలగపూడి రామకృష్ణబాబు, కార్పొరేటర్ నూకరత్న, అక్కరమాని వెంకటరావు పాల్గొన్నారు.కాగా బాలకృష్ణ రోడ్ షోకి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ప్రతి జంక్షన్‌లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆదర్శనగర్‌లో కార్పొరేటర్ మద్ది రామలక్ష్మి,12 వార్డు తోటగరువులో ఒమ్మి సన్యాసిరావు, 11 వార్డులో రాజారావు, 13వ వార్డు అధ్యక్షుడు ధర్మారావు ఘన స్వాగతం పలికారు. రోడ్ షో హనుమంతవాక, పాత డెయిరీ ఫారం, రవీంద్ర నగర్, ఆరిలోవ అంబేడ్కర్ జంక్షన్ వరకూ కొనసాగింది.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వెలగపూడి

సిరిపురం : దళితులను నిలువునా ముంచిన జగన్ మళ్లీ వారిపై ప్రేమ చూపిస్తున్నట్టు నటిస్తున్నారని కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు.శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో జగన్ ప్రభుత్వం దళితులకు చేసిన అన్యాయాలపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించండి : ఏసీపీ

పద్మనాభం/ఆరిలోవ, మే 3 : ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని మధురవాడ నార్త్ జోన్ ఏసీపీ బి. సునీల్ చెప్పారు. శుక్రవారం రాత్రి ఆయన పాండ్రంగి గ్రామంలో ఎన్నికల నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకొని, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరగడానికి సహకరించాలన్నారు. కొట్లాటలు, ఘర్షణలను ప్రోత్సహించిన నాయకులపై కేసులు నమోదు చేసి, రౌడీషీట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. రాజకీయ నాయకుల మాయలో పడి యువకులు భవిష్యత్తు నాశనం చేసుకోరాదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ సీహెచ్ శ్రీధర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. అలాగే ఆరిలోవలోని శ్రీకాంత్‌నగర్‌లో ఉన్న జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలోని బృందావన్‌లో ద్వారకా ఏసీపీ రాంబాబు స్థానికులకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐ గోవిందరావు, ఎస్ఐ రామదాస్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీభరత్, గంటాకు మద్దతు

నగరాల కులస్తుల తీర్మానం

మధురవాడ, మే 3 : కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, భీమిలి అసెంబ్లీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు అండగా నిలవాలని నగరాల కులస్తులు తీర్మానించారు. శుక్రవారం వారు మిథిలాపురి వుడాకాలనీలోని కూటమి ఎన్నికల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 7న వైజాగ్ కన్వెన్షన్‌లో జరిగే కూటమి నగరాల ఆత్మీయ సమావేశానికి శ్రీభరత్, గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్టు చెప్పారు. నగరాల నేతలంతా సమావేశానికి హాజరై మద్దతు ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు పిళ్లా వెంకటరావు, వాండ్రాసి అప్పలరాజు, పిళ్లా నరసింగరావు, నాగోతి వెంకట సత్యనారాయణ, నాగోతి సూర్యప్రకాశరావు, పోతిన యల్లం నాయుడు, తమ్మిన శ్రీను, పోతిన నాయుడు పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం రేపు

పద్మనాభం, మే 3 : మండలంలోని శేరిఖండంలో ఆదివారం షిరిడీ సాయి ధ్యాన మందిరం 14వ వార్షికోత్సవం జరగనుంది. ఈమేరకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు ఉదయం ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం, విభూతి అభిషేకం, మండల పూజలు చేస్తామని చైర్మన్ సంగు శ్రీనివాసరావు చెప్పారు.



కళింగ వైశ్యుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంవీవీ సత్యనారాయణ

కళింగ వైశ్యులకు సముచిత స్థానం

- తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ

వెంకోజీపాలెం, మే 3 : వైసీపీ ప్రభుత్వం కళింగ వైశ్యులకు సముచిత స్థానం కల్పించిందని వైసీపీ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం వెంకోజీపాలెంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కళింగ వైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత ప్రామాణికంగా కులమతాలు తారతమ్యం లేకుండా అన్ని వర్గాలకు, ప్రతిఒక్కరికి సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందించారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ వైసీపీని ఆశీర్వదించి, మద్దతు తెలపాలన్నారు. సమావేశంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచంద్ర,వాసుపల్లి ఎల్లాజీ, ఉమ్మిడి కల్యాణ్, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్యుల అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఆరిలోవ/పెదవాల్తేరు : ఆరిలోవలోని పలు మసీదుల్లో ఎంవీవీ సత్యనారాయణ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపించాలని కోరారు. అలాగే లాసన్స్‌బే కాలనీ, చినవాల్తేరులోని పలు చర్చిలను సందర్శించి, క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు.

విశాలాక్షినగర్ : విశాఖను పరిపాలనా రాజధాని చేస్తామన్న హామీకి సీఎం జగన్ కట్టుబడి ఉన్నారని ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఆయన 9వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ నిర్ణయాలు ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడుతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో ఉత్తరాంధ్రను పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే విశాఖలోనే సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ స్వాతిదాస్, తదితరులు పాల్గొన్నారు.



చర్చిలో ఎంవీవీ పేరిట ప్రత్యేక ప్రార్థనలు

'కూటమితోనే రాష్ట్రాభివృద్ధి'

మధురవాడ, మే 3 : రాష్ట్రంలో రావణ రాజ్యం పోయి రామ రాజ్యం రావాలంటే కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీభరత్ సోదరుడు తేజ కోరారు. శుక్రవారం ఆయన ఏడో వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ ఆధ్వర్యంలో పిల్లకోమటివానిపాలెం, మిథిలాపురి వుడాకాలనీ, పాత మధురవాడ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అష్టకష్టాలు పడ్డారన్నారు. వాటి నుంచి విముక్తి పొందాలంటే కూటమి అధికారంలోకి రావాల్సి ఉందన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పిళ్లా వెంకటరావు, పోతిన నాయుడు, నాగోతి శివాజీ, పోతిన బాలాజీ, నాగోతి సూర్యప్రకాశరావు, కానూరి అచ్చుతరావు, నాగోతి అమరావతి, పోతిన ప్రసాద్, మామిడి దుర్గారావు, పోతిన సోంపాత్రుడు, పిళ్లా రాము, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని ముకుందపురం, కుసులువాడ పంచాయతీల్లో విశాఖ ఎంపీ కూటమి అభ్యర్థి శ్రీభరత్ సోదరుడు తేజ, కృష్ణసాయి ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వైసీపీ నిరంకుశ పాలనకు ప్రతిఒక్కరూ ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుసులువాడ సర్పంచ్ మహంతి వెంకట లక్ష్మి, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీ : కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడె పట్టాభిరామ్ అన్నారు. ఆయన 17వ వార్డు ఆదర్శనగర్‌లో ప్రచారం చేశారు. తూర్పులో వెలగపూడిని నాలుగోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే శ్రీభరత్‌ను గెలిపించాలన్నారు.



ఆదర్శనగర్‌లో ప్రచారం చేస్తున్న చోడె పట్టాభిరామ్



పిల్లకోమటివానిపాలెంలో ప్రచారం చేస్తున్న తేజ

జన కేతనం
ఆంధ్రజ్యోతి
ఉమ్మడి విశాఖపట్నం
10
శనివారం 4 మే 2024


అనకాపల్లి వ్యూ

అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో సైకిల్ జోరు

మొత్తం ఓటర్లు	2,10,897
పురుషులు	1,01,744
మహిళలు	1,09,148
ఇతరులు	5

- నియోజకవర్గానికి ఇప్పటివరకూ 15 సార్లు ఎన్నికలు
- ఆరు పర్యాయలు విజయ ఢంకా మోగించిన టీడీపీ
- నాలుగు సార్లు కమ్యూనిస్టులు...
- కాంగ్రెస్ రెండుసార్లు, ప్రజారాజ్యం, వైసీపీ ఒక్కొక్కసారి గెలుపు
- ఈసారి కూటమి, వైసీపీ మధ్య పోటీ

కమ్యూనిస్టుల కంచుకోటలో టీడీపీ పాగా

ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో క్రమంగా తెలుగుదేశం పార్టీ పాగా వేసింది. 1983లో తొలిసారిగా కమ్యూనిస్టులతో పోటీపడి విజయఢంకా మోగించింది. ఆ తరువాత అదే ఊపు కొనసాగించింది. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇప్పటివరకూ 15 సార్లు ఎన్నికలు జరగ్గా ఆరు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ గెలుపొందింది. సీపీఐ నాలుగు పర్యాయాలు, కాంగ్రెస్ రెండుసార్లు, ప్రజారాజ్యం, వైసీపీ ఒక్కొక్కసారి విజయం సాధించాయి.


కొడగంటి గోవిందరావు


భీశెట్టి అప్పారావు


పీవీ రమణ


రాజా కన్నబాబు

అనకాపల్లి శాసనసభ నియోజకవర్గానికి 1952లో ఎన్నికలు నిర్వహించారు. ఆ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థి కె.గోవిందరావు ఎన్నికయ్యారు. ఆ తరువాత 1955లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఓడించడానికి మిగతా పార్టీలు అన్ని జట్టుకట్టాయి. అప్పుడు కృషికార్ లోక్‌పార్టీ తరఫున పోటీ చేసిన భీశెట్టి అప్పారావు ఎన్నికయ్యారు. ఆ తరువాత సీపీఐ తరఫున 1962, 1967 ఎన్నికల్లో మళ్లీ గోవిందరావు ఎన్నికయ్యారు. 1972లో జరిగిన ఎన్నికల్లో సమీకరణలు మారాయి. కమ్యూనిస్టు పార్టీలో గోవిందరావు, పీవీ రమణ ముఖ్య నేతలు. కాగా గోవిందరావును అసెంబ్లీకి పంపగా ఇతర పదవులకు రమణను ఎంపిక చేసేవారు. ఈ విధంగా రమణను 1951లో జిల్లా బోర్డు సభ్యుడిగా, 1958లో ఎమ్మెల్సీగా పార్టీ ఎంపిక చేసింది. దీన్ని వ్యతిరేకించిన రమణ ఎమ్మెల్యేగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. 1962 ఎన్నికల్లో గోవిందరావును అనకాపల్లి నుంచి, రమణను కొండకర్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేలుగా పోటీకి నిలిపారు. ప్రస్తుతం అచ్యుతాపురం మండలంలో వున్న కొండకర్ల ఆనాడు అసెంబ్లీ నియోజకవర్గంగా ఉండేది. ఈ ఎన్నికల్లో ఇద్దరు నేతలు విజయం సాధించారు. 1972 ఎన్నికల నాటికి నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా కొండకర్లను తొలగించారు. అనకాపల్లి ఒక్కటే మిగిలింది. అదినుంచీ అనకాపల్లి నుంచి గోవిందరావు ప్రాతినిధ్యం


దాడి వీరభద్రరావు


కొణతాల రామకృష్ణ


గంటా శ్రీనివాసరావు

వహిస్తున్నందున పార్టీ రమణకు అవకాశం ఇవ్వలేదు. సీపీఐలో అంతర్గత కలహాలను కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకుంది. సీపీఐ తరపున గోవిందరావు పోటీ చేయగా, కాంగ్రెస్ తరుపున రమణ పోటీ చేసి 6,893 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1978లో జరిగిన ఎన్నికల్లో తిరిగి సీపీఐ తరపున కె.గోవిందరావు పోటీ చేసి జనతా పార్టీ అభ్యర్థి పీవీ చలపతిరావుపై గెలుపొందారు.


పీలా గోవింద


గుడివాడ అమర్‌నాథ్

టీడీపీ ఆవిర్భావం తరువాత జైత్రయాత్ర....

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత అనకాపల్లి నియోజకవర్గంలో కమ్యూనిస్టుల స్పీడుకు బ్రేకులు పడ్డాయి. క్రమంగా నియోజకవర్గంలో కమ్యూనిస్టులు తమ ఉనికిని కోల్పోయారు. టీడీపీ హవా కొనసాగింది. 1983లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి రాజా కన్నబాబు గెలుపొందారు. ఆ తరువాత జరిగిన పరిణామాల్లో కన్నబాబు నాదెండ్ల వర్గంలో చేరడంతో అప్పట్లో ఏఎంఏఎల్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న దాడి వీరభద్రరావు తెలుగుదేశంలో చేరారు. ఆయన వరుసగా నాలుగుసార్లు (1985, 1989, 1994, 1999) విజయం సాధించారు. ఆయన రికార్డును ఇప్పటివరకూ ఎవరూ అధిగమించలేకపోయారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున కొణతాల రామకృష్ణ, 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం తరఫున పోటీ చేసిన గంటా శ్రీనివాసరావు, 2014 ఎన్నికల్లో తెలుగుదేశం తరఫున పీలా గోవింద సత్యనారాయణ, 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ తరఫున గుడివాడ అమర్‌నాథ్ గెలుపొందారు. అనకాపల్లి ఎమ్మెల్యేగా వరుసగా నాలుగుసార్లు దాడి వీరభద్రరావు ఎన్నికయ్యారు. 1985 నుంచి 1999 వరకు దాడి ఎమ్మెల్యేగా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా) తరఫున కొణతాల రామకృష్ణ, వైసీపీ నుంచి మలసాల భరత్‌కుమార్ తలపడుతున్నారు. అనకాపల్లి కోటలో ఎవరు పాగా వేస్తారో చూడాలి.

● కొత్తూరు (అనకాపల్లి)

అనకాపల్లి నియోజకవర్గం విజేతలు వీరే

సంవత్సరం	విజేత	పార్టీ	మెజారిటీ	ప్రత్యర్థి
1952-1955	కొడుగంటి గోవిందరావు	సీపీఐ	6,622	విల్లూరి వెంకటరమణ (కేఎల్‌పీ)
1955-1962	భీశెట్టి అప్పారావు	కేఎల్‌పీ	664	కొడుగంటి గోవిందరావు (సీపీఐ)
1962-1967	కొడుగంటి గోవిందరావు	సీపీఐ	11,750	బి.వి.నాయుడు (కాంగ్రెస్)
1967-1972	కొడుగంటి గోవిందరావు	సీపీఐ	8,295	బి.వి.నాయుడు (కాంగ్రెస్)
1972-1978	పి.వి.రమణ	కాంగ్రెస్	7,893	కె.గోవిందరావు (సిపీఐ)
1978-1983	కె.గోవిందరావు	సీపీఐ	8,437	పి.వి.చలపతిరావు (జతతా పార్టీ)
1983-1985	రాజా కన్నబాబు	టీడీపీ	25,384	మళ్ళ లక్ష్మీనారాయణ (కాంగ్రెస్)
1985-1989	దాడి వీరభద్రరావు	టీడీపీ	29,541	నిమ్మదల సత్యనారాయణ (కాంగ్రెస్)
1989-1994	దాడి వీరభద్రరావు	టీడీపీ	2,258	దంతులూరి దిలీప్‌కుమార్ (కాంగ్రెస్)
1994-1999	దాడి వీరభద్రరావు	టీడీపీ	1,655	దంతులూరి దిలీప్‌కుమార్ (ఇండిపెండెంట్)
1999-2004	దాడి వీరభద్రరావు	టీడీపీ	3,671	కొణతాల రామకృష్ణ (కాంగ్రెస్)
2004- 2009	కొణతాల రామకృష్ణ	కాంగ్రెస్	17,033	దాడి వీరభద్రరావు (టీడీపీ)
2009- 2014	గంటా శ్రీనివాసరావు	ప్రజారాజ్యం	10,866	కొణతాల రామకృష్ణ (కాంగ్రెస్)
2014-2019	పీలా గోవింద సత్యనారాయణ	టీడీపీ	22,341	కొణతాల రఘునాథ్ (వైసీపీ)
2019-2024	గుడివాడ అమర్‌నాథ్	వైసీపీ	8,169	పీలా గోవింద సత్యనారాయణ (టీడీపీ)


అక్కడ ఒకసారి ఓడితే అంతే సంగతులు

ఇదీ మాడుగుల సెంటిమెంట్

- దొండా శ్రీరామ్మూర్తి నుంచి గవిరెడ్డి రామానాయుడు వరకూ అందరిదీ అదేవరుస


కురచా రామునాయుడు


రెడ్డి సత్యనారాయణ


కరణం ధర్మశ్రీ

మాడుగుల నియోజకవర్గంలో ఒకసారి గెలిచి ఎమ్మెల్యే అయినవారు మరుసటి ఎన్నికల్లో ఓటమి చవిచూసినట్టయితే గనుక ఇక అంతే సంగతులు. తిరిగి ఆ స్థానానికి అందుకోలేకపోతున్నారు. చీడికాడ మండలానికి చెందిన రెడ్డి సత్యనారాయణ మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మంత్రిగా పనిచేశారు. అలాగే దేవరాపల్లి మండలం తారువ గ్రామానికి చెందిన బూడి ముత్యాలనాయుడు రెండుసార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై విప్‌గా, రాష్ట్ర మంత్రిగా పనిచేసే అవకాశం దక్కింది.

1955లో జరిగిన ఎన్నికల్లో వడ్డాదికి చెందిన దొండా శ్రీరామ్మూర్తి తన సమీప ప్రత్యర్థి తెన్నేటి విశ్వనాథంపై గెలుపొంది తొలిసారి ఎమ్మె ల్యే అయ్యారు. 1962లో జరిగిన ఎన్నికల్లో తెన్నేటి విశ్వనాథం చేతిలో దొండా శ్రీరా మ్మూర్తి ఓటమి చవిచూశారు. 1967లో మాడుగుల మహారాణి రమాకుమారిదేవి గెలుపొందగా, 1972లో బొడ్డు కళావతి అదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. 1978లో కురచా రామునాయుడు స్వతం త్ర అభ్యర్థిగా పోటీ చేసి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి గుమ్మాల ఆదినారాయణపై గెలు పొందారు. అనంతరం 1985, 89 ఎన్ని కల్లో పోటీ చేసిన కురచా రామునా యుడు రెండుసార్లు రెడ్డి సత్యనారా యణ చేతిలో ఓటమి చెందారు. తరు వాత ఆయనకు పోటీ చేసే అవకాశం కలగలేదు. 1983, 85, 89, 94, 99 ఎన్నికల్లో పోటీ చేసిన రెడ్డి సత్యనారా యణ తన ప్రత్యర్థులపై గెలుపొం దారు. రాష్ట్ర మంత్రిగాను పనిచేశారు. అయితే 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కరణం ధర్మశ్రీ చేతిలో రెడ్డి సత్యనారాయణ ఓటమిచెందారు. ఆ తరువాత ఎన్నికల్లో ఆయనకు ఎక్కడా పోటీ చేసేందుకు అవకాశం కలగ లేదు. 2009 ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీచేసిన గవి రెడ్డి రామానాయుడు ప్రత్యర్థి అవుగడ్డ రామ్మూర్తి నాయుడుపై గెలుపొంది తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. అయితే 2014, 2019 ఎన్నికల్లో రామానాయుడు పోటీ చేసినా వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు చేతిలో ఓటమి చవిచూశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో టీడీపీ టికెట్ కోసం రామానాయుడు విస్తృతంగా ప్రయత్నించినా దక్కలేదు. అంటే నియోజకవర్గంలో ఒకసారి ఓడిన తరువాత మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలుపొందలేకపోయారు. మాడుగుల నియోజకవర్గంలో ఇదొక సెంటిమెంట్‌గా తయారయ్యింది.

● చీడికాడ



మరో ఛాన్స్ ఇస్తే ప్రమాదమే



ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన వారు మరో ఛాన్స్ అడగడంలో అర్థంలేదు. ప్రజలను నమ్మించి నట్టేట ముంచిన నాయకులను ఓటుద్వారా తిరస్కరిద్దాం. పాలకులుగా వ్యవహరించే వారు కాకుండా ప్రజలకు సేవచేయాలనుకునే వారిని గుర్తించి ఓటు వేయాలి. చట్టసభలకు పోటీ చేసే అభ్యర్థుల్లో సేవాభావం ఉన్నవారినే ఎన్నుకుందాం. సంపాదన కోసం వెంపర్లాడే వారితో ఎప్పుడూ ప్రమాదమే.

- శిలపర శెట్టి, అనకాపల్లి

ఓటువిలువ పెంచుదాం



సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో సమర్థులకు ఓటు వేసి ఓటు విలువ పెంచుదాం. బహిరంగ సభల్లో మాట్లాడే వాటిలో పదిశాతం అయినా చట్టసభల్లో మాట్లాడగలిగే వారిని ఎన్నుకోవాలి. చట్టసభల్లో నిద్రపోవడం, దుమ్మొకొట్టేవారితో ఎటువంటి ప్రయోజనం ఉండదు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండి, సమస్యల పరిష్కారానికి కృషిచేసే సమర్థత ఉన్న నాయకులను గెలిపించుకుందాం.

- డి.గురునాథరావు, అక్కయ్యపాలెం

స్టీల్‌ప్లాంట్‌ను రక్షించే వారికే ఓటు



స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటు పరం కాకుండా అడ్డుకుంటామని మాటిచ్చిన పార్టీకే ఓటువేయాలి. మొహమాటంలేకుండా ప్లాంట్ పరిరక్షణకు హామీ ఇచ్చిన నేతలనే ఎన్ను కుందాం. అన్ని వర్గాల ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యలను గాలికొదిలేసే వారిని తిరస్కరిద్దాం. ఆలోచించి మరీ ఓటువేయాలి.

- జి.శ్యామ్‌కుమార్, గోపాలపట్నం

విజన్ ఉన్న నాయకుడు కావాలి



విజన్ ఉన్న నేతను ఎన్నుకుంటనే రాష్ట్రానికి మేలు. విశాఖను ఐటీ హబ్‌గా మార్చి ఉపాధి కల్పన జరగాలి రాష్ట్రంలో సంపద సృష్టించగల నాయకులను ఎన్నుకోవాలి. సార్వత్రిక ఎన్నికల తరుణంలో ప్రజలంతా ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలి.

- జి.సాయిసంపత్, గోపాలపట్నం

మీరూ పంపించండి


ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుం టున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫోటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 98482122433

19,26,390

- ఇదీ విశాఖ పార్లమెంటు నియోజకవర్గ ఓటర్ల సంఖ్య
- బరిలో 33 మంది అభ్యర్థులు
- మొత్తం పోలింగ్ కేంద్రాలు 1,962
- విశాఖ పార్లమెంటుకు 7,063 ఈవీఎంలు అవసరం
- శ్రీకాకుళం, రాజమండ్రి నుంచి ఈవీఎంలు సమీకరణ
- కొత్త ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

విశాఖపట్నం, మే 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అత్యధికంగా విశాఖ పార్లమెంటు స్థానానికి 33 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. దీంతో ప్రతి పోలింగ్ బూత్‌లో మూడు ఈవీఎంలు (ఒక్కో ఈవీఎంలో 16 పేర్లకు మాత్రమే అవకాశం ఉంటుంది) ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో విశాఖ జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాలతోపాటు విజయనగరం జిల్లాలోని శృంగవరపుకోట...మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. పార్లమెంటు పరిధిలో సింహభాగం నగర పరిధిలో ఉండడంతో ఓటర్ల సంఖ్య కూడా భారీగానే ఉంది. తాజా గణాంకాల మేరకు విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మొత్తం 19,26,390 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 9,48,008, మహిళలు 9,78,261, ట్రాన్స్‌జండర్లు 121 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 30,253 మంది ఎక్కువగా ఉన్నారు. రాష్ట్రంలో మూడు లక్షల ఓటర్లు దాటిన అసెంబ్లీ సెగ్మెంట్లు ఐదు ఉండగా...అందులో రెండు (భీమిలి, గాజువాక) విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయి. ఎన్నికల నిర్వహణకు మొత్తం 1962 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. అత్యధికంగా భీమిలి నియోజకవర్గంలో 359, తక్కువగా విశాఖ పశ్చిమలో 222 కేంద్రాలు ఏర్పాటుచేశారు. పార్లమెంటు నియోజక వర్గానికి 33 మంది పోటీ చేస్తున్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో మూడు ఈవీఎంలు ఏర్పాటుచేయాల్సి ఉంది. దీనికి అనుగుణంగా 1,962 పోలింగ్ కేంద్రాలకు 5,886 ఈవీఎంలు ఏర్పాటుచేస్తున్నారు. దీనికి అదనంగా 20 శాతం అదనంగా సిద్ధంగా చేసుకోవాలన్న నిబంధనల మేరకు మరో 1177 మిషన్లు రెడీ చేశారు. దీంతో మొత్తం 7,063 ఈవీఎంలు సమకూర్చారు. జిల్లాలో 500 వరకు అదనపు ఈవీఎంలు ఉండగా, మరో 4500 ఈవీఎంలను రాజమండ్రి, శ్రీకాకుళం జిల్లా నుంచి తెప్పించారు. ఇప్పటికే పార్లమెంటు పరిధిలో ఈవీఎంల కేటాయింపుపై ర్యాండమైజేషన్ పూర్తిచేసిన అధికారులు కొత్తగా సమీకరించిన ఈవీఎంల ర్యాండమైజేషన్ శుక్రవారం నిర్వహించారు.



పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఓటర్లు


నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జండర్లు	మొత్తం
భీమిలి	359	1,78,068	1,84,928	17	3,63,013
విశాఖ తూర్పు	293	1,42,546	1,49,639	21	2,92,206
విశాఖ దక్షిణ	237	1,06,454	1,10,282	34	2,16,770
విశాఖ ఉత్తర	275	1,40,810	1,44,956	23	2,85,789
విశాఖ పశ్చిమ	222	1,05,207	1,08,221	11	2,13,439
గాజువాక	306	1,67,125	1,66,473	13	3,33,611
ఎస్.కోట	270	1,07,798	1,13,762	02	2,21,562
మొత్తం	1,962	9,48,008	9,78,261	121	19,26,390


- నాటి నుంచి నేటి వరకూ ప్రతి ఎన్నికల్లోనూ మండల వాసుల పోటీ

కొయ్యూరులో నేతలకు కొదవ లేదు

- ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా పలువురి ఎన్నిక

రాజకీయంగా కొయ్యూరు మండలానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. స్వాతంత్ర్య వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ మండలానికి చెందిన వారు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉన్నారు. ఎంతోమంది శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు.


గాం మల్లుదొర


ఎంవీవీ సత్యనారాయణ


గొడ్డేటి దేముడు


మాధవి

బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి దేశాన్ని, భారతీయులను బంధవిముక్తులను చేసేందుకు స్వాతంత్ర్య ఉద్యమం నడిపిన అల్లూరి సీతారామరాజుతో ముందుకు నడిచిన గాం మల్లుదొర మండలంలోని నడింపాలెం శివారు దిబ్బలవీధికి చెందినవారు. ఆయన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం అప్పటి గిరిజన కోటాలో ఎంపీగా ఎన్నికయ్యారు. మండలంలోని మంప గ్రామానికి చెందిన ఇంగువ రామన్నపడాల్ ఇక 1972లో ఇండియన్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం 1978లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలింది. కాంగ్రెస్ (ఐ) తరఫున శరభన్నపాలేనికి లోకుల కన్నాలుకు చింతపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అవకాశం లభించింది. అప్పటిలో రెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన చింతపల్లి మండలానికి చెందిన దేపూరి కొండలరావు చేతిలో కన్నాలు పరాజయం పాలయ్యారు. అనంతరం 1983లో పార్టీ టికెట్ లభించకపోవడంతో కన్నాలు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి మరో దఫా ఓటమి చవిచూసారు. అనంతరం 1985లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కొయ్యూరు గ్రామానికి చెందిన ఎంవీవీ సత్యనారాయణ చింతపల్లి నియోజకవర్గం పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1989 ఎన్నికల్లో పొత్తుతో భాగంగా చింతపల్లి సీటును సీపీఐకి తెలుగుదేశం పార్టీ కేటాయించింది. సీపీఐ అభ్యర్థిగా అప్పటి సమితి అధ్యక్షుడు మండలంలోని మాల మాకవరం గ్రామానికి చెందిన కొర్రు మల్లయ్య పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి బాలరాజు చేతిలో ఓటమి పాలయ్యారు. తిరిగి 1994 ఎన్నికల్లో పొత్తు కొనసాగడంతో చింతపల్లి సీటును తిరిగి సీపీఐకు కేటాయించగా మండలంలో శరభన్నపాలేనికి చెందిన ఉపాధ్యాయుడు గొడ్డేటి దేముడు పోటీ చేసి సిట్టింగ్ ఎమ్మెల్యే బాలరాజుపై విజయం సాధించారు. అనంతరం 1999లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ తిరిగి ఎంవీవీ సత్యనారాయణకు దక్కడంతో ఇదే మండలానికి చెందిన సీపీఐ అభ్యర్థి దేముడుపై విజయం సాధించి రెండో దఫా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో చింతపల్లి నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో సీపీఐ తరఫున గొడ్డేటి దేముడు, తెలుగుదేశం పార్టీ తరఫున చల్లంగి జ్ఞానేశ్వరి పోటీ చేయగా, తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా ఇండిపెండెంట్‌గా ఎంవీవీ బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో సీపీఐ తరఫున బరిలో ఉన్న దేముడును విజయం వరించింది. అనంతరం చింతపల్లి నియోజకవర్గాన్ని రద్దు చేసి 2009లో పాడేరు నియోజకవర్గంలో విలీనం చేశారు. 2009 ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థి దేముడుపై కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి బాలరాజు స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు.

అనంతరం 2014 ఎన్నికల్లో జరిగిన ఎన్నికల్లో తిరిగి గొడ్డేటి దేముడు సీపీఐ తరఫున తిరిగి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో శరభన్నపాలెం గ్రామానికి చెందిన లోకుల కన్నాలు వారసుడిగా లోకుల గాంధీ (ఎన్ఆర్ఐ) బీజేపీ తరఫున పోటీ చేసి ఓటమి చవిచూశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు వారసురాలిగా గొడ్డేటి మాధవి అరకులోయ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా వైసీపీ తరఫున బరిలో నిలిచి గెలుపొందారు.

● కొయ్యూరు